




RNI TELTEL/2024/89620

తెలంగాణ

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక



GK MEDIA
Voice of People
CHANNEL NO. 433
SSLC CABLE NETWORK
SSLC కేబుల్ నెట్‌వర్క్‌లో వస్తుంది



ప్రచురణ : తెలంగాణ | సంపుటి 02 | సంచిక 343 | సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు | పేజీలు - 08 | సోమవారం 21 - సెప్టెంబర్ - 2026 | వెల రూ. 5 /-





చదవండి.. చదివించండి..
నేటి శుభోదయ
ప్రతిక్షణం.. ప్రజల కోసం...
నిజమైన వార్తలు.. నమ్మకమైన పత్రిక
వార్తలు, ప్రకటనల కోసం సంప్రదించండి
మా వెబ్‌సైట్ www.netishubhodaya.com
వాట్సాప్ 9696571571
మీ నమ్మకం.. మా బాధ్యత.. శుభోదయంతో ప్రతి ఉదయం ప్రగతివైపు!

RNI TELTEL/2024/89620
తెలంగాణ
# నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

GK MEDIA
Voice of People
CHANNEL NO. 433
SSLC CABLE NETWORK
SSLC కేబుల్ నెట్‌వర్క్‌లో వస్తుంది

ప్రచురణ : తెలంగాణ | సంపుటి 02 | సంచిక 343 | సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు | పేజీలు - 08 | సోమవారం 21 - సెప్టెంబర్ - 2026 | వెల రూ. 5 /-

## మనవాళ్లు చైనాకు పట్టుబడ్డప్పుడు
# నా పనైపోయిందనుకున్నా
## - అజిత్ దోవల్



- యువ ఐపీఎస్ అధికారిగా ఉన్నప్పటి ఘటనను గుర్తుచేసుకున్న డోభాల్
- ఆయన పంపిన నిఘా బృందాన్ని చైనా సైన్యం అదుపులోకి తీసుకుంది
- ఈ ఘటనతో తన కెరీర్ ముగిసిపోయిందని భావించినట్లు వెల్లడి
- ఐఐటీ రూర్కీ స్నాతకోత్సవంలో పాత జ్ఞాపకాలను పంచుకున్న డోభాల్

2

# పాలిటెక్నిక్ విలీనంపై యూటర్న్..
## విద్యార్థుల ఉద్యమంతో దిగొచ్చిన సర్కార్..!

- యూనివర్సిటీలో పాలిటెక్నిక్ విలీన ప్రతిపాదనను ఉపసంహరించుకున్న ప్రభుత్వం
- జీవో 97కు వ్యతిరేకంగా 37 రోజుల పాటు సాగిన విద్యార్థుల ఉద్యమం విజయం
- సీఎం రేవంత్ రెడ్డికి కేకే కమిటీ నివేదిక సమర్పణతో ముగిసిన ప్రతిష్టంభన
- సాంకేతిక విద్యాశాఖ, ఏఐసీటీఈ నిబంధనల ప్రకారమే యథాతథంగా పాలిటెక్నిక్ విద్య

2

## తెలంగాణ కాంగ్రెస్‌లో కీలక మార్పులు..
# మూడు జిల్లాలకు కొత్త అధ్యక్షులు

రంగారెడ్డి డీసీసీ అధ్యక్షురాలిగా చిగిరింత పారిజాత

సంగారెడ్డి అధ్యక్షుడిగా పటోళ్ల చంద్రశేఖర్ రెడ్డి

రామగుండం కార్పొరేషన్ అధ్యక్షుడిగా ఎండీ ముస్తఫా

పార్టీ బలోపేతం దిశగా ఏఐసీసీ చర్యలు



**నేటి శుభోదయ, హైదరాబాద్ :** తెలంగాణ కాంగ్రెస్ సంస్థాగత బలోపేతం దిశగా పార్టీ అధిష్ఠానం కీలక నిర్ణయం తీసుకుంది. 'సంఘటన్ సృజన్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా మూడు జిల్లా కాంగ్రెస్ కమిటీలకు (డీసీసీ) నూతన అధ్యక్షులను నియమించింది. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆమోదంతో పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఈ నియామక ఉత్తర్వులను విడుదల చేశారు. ఈ నియామకాలు తక్షణమే అమల్లోకి వస్తాయని ఆయన స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షురాలిగా చిగిరింత పారిజాత, సంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షుడిగా పటోళ్ల చంద్రశేఖర్ రెడ్డి, రామగుండం కార్పొరేషన్ డీసీసీ అధ్యక్షుడిగా ఎండీ ముస్తఫా నియమితులయ్యారు. హైదరాబాద్ మహానగరానికి సమీపంలో ఉండే రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాలు రాజకీయంగా అత్యంత కీలకమైనవి కాగా, రామగుండం ప్రధాన పారిశ్రామిక ప్రాంతం కావడంతో పార్టీ ఇక్కడ ప్రత్యేక దృష్టి సారించింది. దేశవ్యాప్తంగా పార్టీని జిల్లా స్థాయిలో బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ చేపట్టిన పునర్వ్యవస్థీకరణ చర్యల్లో భాగంగానే ఈ నియామకాలు జరిగినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.

## ఈ నెల 30 లోపు ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరి.. లేదా
# సంక్షేమ పథకాలు కట్
## - రైతులకు కీలక అలెర్ట్



కేంద్ర, రాష్ట్ర సంక్షేమ పథకాలు, సబ్సిడీలు అందాలంటే ప్రతి రైతుకు ప్రత్యేక గుర్తింపు ఐడీ తప్పనిసరి.

సెప్టెంబర్ 22 నుంచి 30 వరకు స్థానిక వ్యవసాయ అధికారుల పర్యవేక్షణలో నేరుగా నమోదు ప్రక్రియ.

ఆధార్ కార్డు, పట్టాదారు పాస్‌బుక్, మొబైల్ నంబర్ ఉంటే నిమిషాల్లోనే రిజిస్ట్రేషన్ పూర్తి.

పంట రుణాలు, ఎరువుల కొనుగోలు, మద్దతు ధరల చెల్లింపులకు ఈ ఒక్క ఐడీయే కీలకం.

**నేటి శుభోదయ, హైదరాబాద్ :** తెలంగాణ రైతులకు ప్రభుత్వం ముఖ్యమైన సూచన చేసింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పథకాలు పొందాలంటే రైతులు అందరూ ఫార్మర్ రిజిస్ట్రీలో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సూచించింది. ఈ నెల 30వ తేదీలోపు ఈ ప్రక్రియ పూర్తి చేసుకోకపోతే ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు పొందడంలో ఇబ్బందులు ఎదురవుతాయని హెచ్చరించింది. కేంద్ర ప్రభుత్వం ఒకే రైతు .. ఒకే గుర్తింపు.. సమగ్ర సేవలు అన్న కాన్సెప్ట్ తో రైతుల కోసం ఫార్మర్ రిజిస్ట్రీని ప్రవేశపెట్టింది. ఇందులో నమోదు చేసుకుంటే ప్రతి రైతుకు ఒక యూనిక్ ఐడీ వస్తుంది. ఈ ఐడీ ద్వారా రైతులను సులభంగా గుర్తించి, సంక్షేమ పథకాలు అందించవచ్చు. పీఎం కిసాన్, రైతు భరోసా వంటి పథకాలు పొందాలంటే ఈ ఐడీ తప్పనిసరి. సెప్టెంబర్ 22 నుంచి 30 వరకు తొమ్మిది రోజుల ....

2



## ఎల్నినో కంటే రేవంత్ రెడ్డే ప్రమాదకరం
## - హరీశ్ రావు

- అవకాశం ఉన్నా కరెంట్ ఇవ్వకుండా లేని కరవును సృష్టిస్తున్నారంటూ హరీశ్ రావు ఫైర్
- 24 గంటల కరెంట్ పోయి 6-7 గంటలకే పరిమితమైందని విమర్శలు
- మూడు పంటల నుంచి రైతుబంధు పెండింగ్‌లో పెట్టారని ఆరోపణ

2



## కరీంనగర్‌లో దొంగల హల్‌చల్..
## గ్యాస్ కట్టర్లతో 2 ఏటీఎంలు లూటీ

- కరీంనగర్‌లో రెండు ఎస్‌బీఐ ఏటీఎంలలో భారీ చోరీ
- గ్యాస్ కట్టర్లతో మిషన్లు ధ్వంసం చేసి నగదు అపహరణ
- దొంగల ముఠాలో మహిళ.. సీసీటీవీ ఫుటేజీలో గుర్తింపు
- మహారాష్ట్ర రిజిస్ట్రేషన్ వాహనంలో పరారైన దుండగులు

2



## దళితుల భూముల్లో
# అంగుళం కూడా తీసుకోం..
## ఆయన మాటలు నమ్మొద్దు - మంత్రి పొంగులేటి



కేసీఆర్ ఫామ్‌హౌస్‌పై విచారణ నేపథ్యంలో దళిత రైతులకు నోటీసులు

దళితుల భూములపై మంత్రి పొంగులేటి భరోసా

భూ రికార్డుల పరిశీలన హక్కుల పరిరక్షణకేనని, భూసేకరణ కాదని వివరణ

కొందరు స్వార్థ ప్రయోజనాల కోసం దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపణ

2

# నేను వాళ్లూ, వీళ్లూ వదిలిన బాణాన్ని కాదు : కవిత

- కొడంగల్‌లో పాంచజన్య సంకల్ప సభ
- కొడంగల్ గడ్డపై నుంచి చెబుతున్నా.. నేను ఎవరి బాణాన్ని కాదు అంటూ కవిత వ్యాఖ్యలు
- అధికారానికి దూరంగా ఉన్న బహుజనుల బాణాన్ని నేనని వ్యాఖ్య
- యువత, బహుజనుల కోసం ఎవరితోనైనా పోరాడు తానని ప్రకటన



**నేటి శుభోదయ, కొడంగల్ :** తాను వాళ్లూ వీళ్లూ వదిలిన బాణాన్ని కాదని, దశాబ్దాలుగా అధికారానికి, విద్యకు దూరంగా ఉన్న బహుజనుల బాణాన్ని అని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. యువత, బహుజనుల హక్కుల కోసం ప్రధాని మోదీ, సీఎం రేవంత్ రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్‌తో అయినా కొట్లాడటానికి సిద్ధమని ఆమె ప్రకటించారు. వికారాబాద్ జిల్లా కొడంగల్‌లో ఆదివారం నిర్వహించిన 'పాంచజన్య సంకల్ప సభ'లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సభకు ముందు కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీగా వేదిక వద్దకు చేరుకున్న కవిత, తన రాజకీయ వైఖరిని వివరిస్తూ ప్రత్యర్థులపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. "నన్ను కాంగ్రెస్ వదిలిన బాణమని బీఆర్ఎస్ వాళ్లు, కేసీఆర్ వదిలిన బాణమని రేవంత్‌రెడ్డి అంటున్నారు. మరికొందరు తలకాయ లేనివాళ్లు బీజేపీ బాణమని మాట్లాడుతున్నారు. కొడంగల్ గడ్డపై నుంచి నేను ఒక్కటే . నేను తెలంగాణ బహుజనుల బాణాన్ని. యువజనుల యుద్ధ నినాదాన్ని. అంబేడ్కర్ వాదాన్ని, మహాత్మ జ్యోతిబా ఫులే ఆత్మగౌరవ నినాదాన్ని నేను" అని కవిత ఉద్ఘాటించారు..

2

### ఈ నెల 30 లోపు ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరి.. లేదా

# సంక్షేమ పథకాలు కట్

### - రైతులకు కీలక అలెర్ట్

**మొదటిపేజీ తరువాయి..** పాటు గ్రామాల్లో ప్రత్యేక క్యాంపెయిన్లు నిర్వహిస్తున్నారు. అధికారులు గ్రామాలకు వచ్చి ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేస్తారు. లేదా రైతులు మండల పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద కూడా నమోదు చేసుకోవచ్చు. ఇప్పటికే నమోదు అయినవారు మళ్లీ చేసుకోవాల్సిన అవసరం లేదు. రైతులు ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు కోసం ఆధార్ కార్డు, భూమి పాస్‌బుక్, ఆధార్‌కు లింక్ అయిన మొబైల్ నంబర్ ఉంటే చాలు. ఐడీ వచ్చిన తర్వాత దాన్ని నోట్ చేసుకుంటే సరిపోతుంది. ఈ ఐడీ వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. కేంద్ర, రాష్ట్ర పథకాలు, రాయితీలు, సబ్సిడీలు పొందవచ్చు. బ్యాంకుల నుంచి పంట రుణాలు తీసుకోవడం సులభం అవుతుంది. ఎరువులు బుక్ చేసుకోవడానికి, వరి, పత్తి, మొక్కజొన్న, కంది వంటి పంటలకు కనీస మద్దతు ధర పొందడానికి కూడా ఉపయోగపడుతుంది. మీ ఐడీ నంబర్ తెలుసుకోవాలంటే https://tlfr.agristack.gov.in/farmer-registry-tl/#/check-EnrolmentStatus లింక్‌లో ఆధార్ నంబర్ ఎంటర్ చేసి, ఓటీపీ వేస్తే స్క్రీన్‌పై కనిపిస్తుంది. రైతులందరూ ఈ అవకాశాన్ని వదలకుండా సమయానికి నమోదు చేసుకోవాలని ప్రభుత్వం కోరుతోంది. ఈనెల 30 వతేదీ వరకే డెడ్ లైన్ కావటంతో అసలే మరచిపోవద్దని పేర్కొంది.

# ఎల్ నినో కంటే రేవంత్ రెడ్డే ప్రమాదకరం

### - హరీశ్ రావు

**మొదటిపేజీ తరువాయి..** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రకృతి విపత్తు అయిన ఎల్ నినో కంటే రేవంత్ రెడ్డే రాష్ట్రానికి అత్యంత ప్రమాదకరమని ఆయన తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే కరెంట్ కోతలు విధిస్తూ, నీళ్లు ఇవ్వకుండా రైతులను ఇబ్బంది పెడుతోందని, రాష్ట్రంలో లేని కరవును సృష్టిస్తోందని ఆరోపించారు. యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరులో పలువురు కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరిన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హరీశ్ రావు మాట్లాడారు. రాష్ట్రంలో జరుగుతున్న సర్వేలన్నీ కేసీఆర్‌కు అనుకూలంగా ఉన్నాయని, అందుకే కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి చేరికలు పెరిగాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని చెప్పుకుంటూనే రాక్షస పాలన సాగిస్తోందని విమర్శించారు. "అవకాశం ఉన్నప్పటికీ విద్యుదుత్పత్తి చేయకుండా బొగ్గు కొరత అనే సాకుతో కరెంట్ కోతలు విధిస్తున్నారు. కేసీఆర్ గారి హయాంలో 24 గంటల ఉచిత కరెంట్ ఇస్తే.. ఇప్పుడు కేవలం 6-7 గంటల నాణ్యత లేని విద్యుత్ మాత్రమే వస్తోంది. దీంతో పంటలు ఎండిపోతున్నాయి. కృష్ణా నదిలో నీళ్లున్నా కల్వకుర్తి, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్ వంటి లిఫ్టులను ఆన్ చేయడం లేదు," అని హరీశ్ రావు మండిపడ్డారు. మూడు పంటల నుంచి రైతుబంధు నిధులు విడుదల చేయలేదని, కరోనా కష్టకాలంలో కూడా కేసీఆర్ ప్రభుత్వం రైతుబంధు ఆపలేదని గుర్తుచేశారు. యాదాద్రి లక్ష్మీనరసింహస్వామిపై ప్రమాణం చేసి కూడా సీఎం రేవంత్ రెడ్డి దేవుణ్ని మోసం చేశారని ఆరోపించారు. బాండ్ పేపర్లపై ఇచ్చిన 420 హామీలు, గొర్రెల పంపిణీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాల ఊసే లేదని విమర్శించారు. తనను ప్రశ్నించినందుకు పిట్ట బెదిరింపులకు పాల్పడితే భయపడేది లేదని, ఆయన సంగతి చూస్తామని హెచ్చరించారు. "కేసీఆర్‌పై బురద చల్లితే రైతులకు న్యాయం జరగదు. పాలించడం చేతకాకపోతే నుదుటిపై 'నామమ్' రాసుకుని ప్రజలకు క్షమాపణ చెప్పాలి" అని హరీశ్ రావు హితవు పలికారు.

### కరీంనగర్‌లో దొంగల హల్‌చల్..

# గ్యాస్ కట్టర్లతో రెండు ఏటీఎంలు లూటీ

**మొదటిపేజీ తరువాయి..** కరీంనగర్ పట్టణంలో ఇవాళ తెల్లవారుజామున దొంగలు రెచ్చిపోయారు. పట్టణంలోని రెండు వేర్వేరు ప్రాంతాల్లో ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) ఏటీఎంలను లక్ష్యంగా చేసుకుని భారీగా నగదును అపహరించుకుపోయారు. గ్యాస్ కట్టర్ల సహాయంతో ఏటీఎం మిషన్లను ధ్వంసం చేసి, లోపలున్న నగదుతో పరారయ్యారు. ఈ ఘటనలు పోలీసులకు సవాలుగా మారాయి. వివరాల్లోకి వెళితే.. కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దుర్శేడ్, ఎల్ఎండీ పోలీస్ స్టేషన్ పరిధిలోని తిమ్మాపూర్‌లో ఉన్న ఎస్‌బీఐ ఏటీఎంలలో ఈ చోరీలు జరిగాయి. దుర్శేడ్ ఏటీఎంలోకి తెల్లవారుజామున 3:30 గంటల సమయంలో కారులో వచ్చిన ఇద్దరు దుండగులు, వారిలో ఒక మహిళ కూడా ఉన్నట్లు సీసీటీవీ ఫుటేజీ ద్వారా పోలీసులు గుర్తించారు. ఏటీఎంలోకి ప్రవేశించగానే వారు సీసీ కెమెరాలపై ఒక రకమైన ద్రవాన్ని చల్లి, ఆ తర్వాత గ్యాస్ కట్టర్‌తో మిషన్‌ను కట్ చేశారు. ఈ ఏటీఎం నుంచి సుమారు రూ.8 లక్షలు అపహరించినట్లు ప్రాథమికంగా నిర్ధారించారు. తిమ్మాపూర్ ఏటీఎంలో ఎంత నగదు పోయిందనేది ఇంకా తెలియరాలేదు. దొంగతనానికి పాల్పడినప్పుడు నిందితులు టోపీలు, కళ్లద్దాలు, మాస్కులు, గ్లోవ్‌లు ధరించి తమ గుర్తింపు తెలియకుండా జాగ్రత్తపడ్డారు. దుర్శేడ్ ఏటీఎంలో చోరీ జరుగుతున్న సమయంలోనే ఎస్‌బీఐ ఢిల్లీ కార్యాలయానికి అలారం వెళ్లింది. దీంతో వారు స్థానిక అధికారులను అప్రమత్తం చేశారు. ఈ ఘటనలపై పోలీసులు రెండు వేర్వేరు కేసులు నమోదు చేసి, దర్యాప్తు ముమ్మరం చేశారు. నిందితులను పట్టుకోవడానికి ప్రత్యేక బృందాలను రంగంలోకి దించారు. ఘటనా స్థలంలో లభించిన ఆధారాలతో పాటు సీసీటీవీ ఫుటేజీలను క్షుణ్ణంగా విశ్లేషిస్తున్నారు. దొంగలు మహారాష్ట్ర రిజిస్ట్రేషన్‌తో ఉన్న వాహనాన్ని ఉపయోగించినట్లు గుర్తించారు. ఈ వాహనాన్ని ట్రేస్ చేయడానికి టోల్‌ప్లాజాల వద్ద ఉన్న సీసీటీవీ ఫుటేజీలను కూడా పరిశీలిస్తున్నారు. ఇటీవల కాలంలో తెలంగాణలో ఏటీఎం దొంగతనాలు పెరిగిపోవడం ఆందోళన కలిగిస్తోంది. గత మే నెలలో మహబూబ్‌నగర్‌లో ఇలాగే ఒక ఎస్‌బీఐ ఏటీఎంను గ్యాస్ కట్టర్‌తో కోసి రూ. 2.30 లక్షలు ఎత్తుకెళ్లారు. వరుసగా జరుగుతున్న ఈ ఘటనల నేపథ్యంలో ఏటీఎంల వద్ద భద్రతను కట్టుదిట్టం చేసే విషయంపై పోలీసు అధికారులు బ్యాంకు అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నారు.

## పాలిటెక్నిక్ విలీనంపై యూటర్న్.. విద్యార్థుల ఉద్యమంతో దిగొచ్చిన సర్కార్..!

**మొదటిపేజీ తరువాయి..** యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో పాలిటెక్నిక్ విలీనం ప్రతిపాదనపై కాంగ్రెస్ ప్రభుత్వం యూటర్న్ తీసుకుంది. జీవో 97ను నిరసిస్తూ విద్యార్థి లోకం నిర్వహించిన 37 రోజుల ఉద్యమంతో సర్కార్ దిగొచ్చింది. దాంతో, విలీనం నిర్ణయానికి బ్రేక్ పడింది. శక్తి శాఖలో ఉద్యోగుల కేటాయింపు విషయం కూడా ఇక్కడితో ముగిసినట్టే. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో పాలిటెక్నిక్ విలీనం కోసం జూలై 3వ తేదీన విడుదల చేసిన 97 జీవోపై విద్యార్థి, అధ్యాపక లోకం భగ్గుమనడంతో ప్రభుత్వం వెనక్కి తగ్గింది. శక్తి శాఖలో ఉద్యోగుల కేటాయింపు అంశంపై కూడా తీవ్ర నిరసను వ్యక్తమవ్వడంతో.. కేకే కమిటీ పరిస్థితులపై సీఎం రేవంత్ రెడ్డికి నివేదిక అందించింది. దాంతో, పాలిటెక్నిక్ విలీనం ప్రతిపాదనపై సర్కార్ యూటర్న్ తీసుకుంది. కాబట్టి పాత పద్ధతిలోనే డిప్లొమా విద్య.. సాంకేతిక విద్యాశాఖ పరిధిలోనే కాలేజీల కొనసాగనున్నాయి. అలానే సాంకేతిక విద్యా మండలి, ఏఐసీటీఈ విధానాలు యథాతథంగా ఉండనున్నాయి. దాంతో, 37 రోజుల విద్యార్థులు, అధ్యాపకుల పోరాటానికి ఫలితం దక్కింది.

## మనవాళ్లు చైనాకు పట్టుబడ్డప్పుడు నా పనైపోయిందనుకున్నా : అజిత్ దోవల్

**మొదటిపేజీ తరువాయి..** జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ తన ఉద్యోగ జీవితం తొలినాళ్లలో ఎదురైన ఓ క్లిష్టమైన సంఘటనను గుర్తుచేసుకున్నారు. చైనా సైన్యం తన బృందాన్ని అదుపులోకి తీసుకున్నప్పుడు, ఇక తన పనైపోయిందన్న ఆందోళనకు గురయ్యానని ఆయన వెల్లడించారు. ఐఐటీ రూర్కీ స్నాతకోత్సవంలో విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించిన ఆయన, ఈ ఆసక్తికరమైన విషయాన్ని పంచుకున్నారు. సిక్కిం భారత్‌లో విలీనమవుతున్న సమయంలో తాను యువ ఐపీఎస్ అధికారిగా అక్కడ ఇంటెలిజెన్స్ బాధ్యతలు చూసేవాడినని దోవల్ తెలిపారు. సరిహద్దుల్లో చైనా పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ (పీఎల్‌ఏ) కదలికలపై నిఘా పెట్టడం తన విధుల్లో భాగమని చెప్పారు. ఆ క్రమంలో, సరిహద్దు ప్రాంతంలో నిఘా కోసం ఒక బృందాన్ని పంపానని, వారు సుమారు 8 రోజుల్లో తిరిగి రావాల్సి ఉందని పేర్కొన్నారు. అయితే, రోజులు గడుస్తున్నా వారి నుంచి ఎలాంటి సమాచారం రాలేదని దోవల్ వివరించారు. "5 రోజులు, 10 రోజులు, 15 రోజులు గడిచినా వారి ఆచూకీ తెలియలేదు. హిమపాతం వంటి ప్రమాదాలు జరిగినట్లు కూడా ఎక్కడా సమాచారం లేదు. దీంతో వృత్తిపరంగా, మానవతా దృక్పథం తో తీవ్ర ఆందోళనకు గురయ్యాను" అని అన్నారు. కొన్ని రోజుల తర్వాత హెడ్ క్వార్టర్స్ నుంచి ఫోన్ వచ్చిందని, తాను పంపిన బృందం చైనా కస్టడీలో ఉందని ఉన్నతాధికారి చెప్పినప్పుడు మరింత ఆందోళన చెందానని తెలిపారు. చర్చల అనంతరం చైనా ఆ బృందాన్ని తిరిగి భారత్‌కు అప్పగించిందని దోవల్ చెప్పారు. "కానీ, వారు తిరిగి వచ్చినప్పుడు మానసికంగా, శారీరకంగా పూర్తిగా కుంగిపోయి ఉన్నారు" అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై విచారణ ప్రారంభం కావడంతో, చిన్న వయసులోనే తన కెరీర్ ముగిసిపోయిందని, మరో కొత్త ఉద్యోగం చూసుకోవాలని భావించినట్లు ఆయన గుర్తుచేసుకున్నారు. అయితే, విచారణలో అసలు వాస్తవం బయటపడింది. తన బృందానికి హెడ్ క్వార్టర్స్ నుంచి అందించిన మ్యాపులు, స్కెచ్‌లలో లోపాలు ఉన్నాయని, ఆ తప్పిదం కారణంగానే వారు దారి తప్పి చైనా భూభాగంలోకి వెళ్లారని తేలింది. దీంతో ఈ ఘటనలో తన తప్పేమీ లేదని నిరూపితమైనట్లు దోవల్ తన పాత జ్ఞాపకాలను పంచుకున్నారు.

## నేను వాళ్లూ, వీళ్లూ వదిలిన బాణాన్ని కాదు : కవిత

**మొదటిపేజీ తరువాయి..** తాను వాళ్లూ వీళ్లూ వదిలిన బాణాన్ని కాదని, దశాబ్దాలుగా అధికారానికి, విద్యకు దూరంగా ఉన్న బహుజనుల బాణాన్ని అని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. యువత, బహుజనుల హక్కుల కోసం ప్రధాని మోదీ, సీఎం రేవంత్ రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్‌తో అయినా కొట్లాడటానికి సిద్ధమని ఆమె ప్రకటించారు. వికారాబాద్ జిల్లా కొడంగల్‌లో ఆదివారం నిర్వహించిన 'పాంచజన్య సంకల్ప సభ'లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సభకు ముందు కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీగా వేదిక వద్దకు చేరుకున్న కవిత, తన రాజకీయ వైఖరిని వివరిస్తూ ప్రత్యర్థులపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. "నన్ను కాంగ్రెస్ వదిలిన బాణమని బీఆర్ఎస్ వాళ్లు, కేసీఆర్ వదిలిన బాణమని రేవంత్‌రెడ్డి అంటున్నారు. మరికొందరు తలకాయ లేనివాళ్లు బీజేపీ బాణమని మాట్లాడుతున్నారు. కొడంగల్ గడ్డపై నుంచి నేను ఒక్కటే చెబుతున్నా. నేను తెలంగాణ బహుజనుల బాణాన్ని. యువజనుల యుద్ధ నినాదాన్ని. అంబేద్కర్ వాదాన్ని, మహాత్మ జ్యోతిబా పూలే ఆత్మగౌరవ నినాదాన్ని నేను" అని కవిత ఉద్ఘాటించారు. ఒక మహిళ ఎవరి మద్దతు లేకుండా రాజకీయంగా నిలబడగలదని నిరూపించేందుకే ఇక్కడికి వచ్చానని, ప్రజలు తనకు ధైర్యం ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కవిత విమర్శలు చేశారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని గట్టు, కేటీదొడ్డి మండలాల్లో అక్షరాస్యత రేటు అఫ్ఘానిస్తాన్‌తో సమానంగా ఉందని, గతంలో విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన రేవంత్ రెడ్డి అప్పుడు ఏం చేశారని నిలదీశారు. దేశంలో మహిళలను మహారాణులుగా కీర్తిస్తారని, కానీ వంటింట్లోని గిన్నెల మీద కూడా మగవాళ్ల పేర్లే ఉంటాయని ఆవేదన వ్యక్తం చేశారు. 29 రాష్ట్రాలున్న దేశంలో కేవలం ఒక్క రాష్ట్రానికి మాత్రమే మహిళ ముఖ్యమంత్రిగా ఉన్నారని గుర్తుచేశారు. బహుజనులు, మహిళలు, యువత రాజకీయంగా ఎదిగేందుకు తన పోరాటం కొనసాగుతుందని కవిత తెలిపారు.

## దళితుల భూముల్లో అంగుళం కూడా తీసుకోం.. ఆయన మాటలు నమ్మొద్దు - మంత్రి పొంగులేటి

**మొదటిపేజీ తరువాయి..** రాష్ట్రంలోని దళితుల భూముల్లో అంగుళం కూడా ప్రభుత్వం తీసుకోదని, వారి భూములకు పూర్తి భద్రత కల్పిస్తామని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం స్పష్టం చేశారు. దళితులు, గిరిజనుల భూములను లాక్కోవడం ప్రజల ప్రభుత్వ విధానం కాదని ఆయన తేల్చిచెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం దళితుల భూములకు పూర్తి రక్షణ కవచంగా నిలుస్తుందని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని హామీ ఇచ్చారు. దళితులు, గిరిజనులు, బడుగు బలహీన వర్గాల ఆశీస్సులతోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని పొంగులేటి పేర్కొన్నారు. సామాజిక న్యాయం, పేదల సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వాల ప్రధాన ప్రాధాన్యతలని అన్నారు. భూసంస్కరణలు, భూ పంపిణీ వంటి చారిత్రక నిర్ణయాలతో నిరుపేద దళితులకు భూములు ఇచ్చి హక్కులు కల్పించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని తెలిపారు. తెలంగాణ ప్రాంతంలో సుమారు 25 లక్షల ఎకరాల భూమిని దళితులకు, 2 లక్షల ఎకరాల పోడు భూములను గిరిజనులకు పంపిణీ చేసిన ఘనత కాంగ్రెస్‌దేనని పేర్కొన్నారు. అధికారంలోకి వస్తే దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని చెప్పి మోసం చేసిన 'దొర' కేసీఆర్ మాటలను నమ్మవద్దని ఆయన ప్రజలను కోరారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు చెందిన ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌పై విచారణ జరుపుతామని సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించిన నేపథ్యంలో ఈ వివాదం మొదలైంది. ఈ ఫామ్‌హౌస్ దాదాపు 700 ఎకరాల్లో విస్తరించి ఉందని, అందులో 388 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని ముఖ్యమంత్రి ఆరోపించారు. ఈ క్రమంలోనే ఎర్రవల్లి గ్రామానికి చెందిన 120 మంది దళిత రైతులకు రెవెన్యూ అధికారులు నోటీసులు జారీ చేశారు. భూ యాజమాన్య హక్కులకు సంబంధించిన పత్రాలతో హాజరుకావాలని ఆ నోటీసుల్లో పేర్కొనడంతో దళితుల్లో ఆందోళన మొదలైంది. ఈ నేపథ్యంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. "ప్రభుత్వం మీ భూమిలో అంగుళం కూడా తీసుకోదు. మీ భూములను స్వాధీనం చేసుకునే ఉద్దేశం ఈ ప్రభుత్వానికి లేదు. మీ భూముల విషయంలో ఎలాంటి భయం, ఆందోళన అవసరం లేదు. ప్రజల ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది" అని దళితులకు భరోసా ఇచ్చారు. భూ రికార్డుల పరిశీలన, సర్వే, భూ సమస్యల పరిష్కారం వంటి ప్రక్రియలను భూములు లాక్కోవడంగా చూడటం సరికాదని ఆయన హితవు పలికారు. ప్రజల భూ హక్కులను స్పష్టంగా నమోదు చేయడం, వివాదాలను పరిష్కరించడం, వారి హక్కులకు రక్షణ కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని వివరించారు. కొంతమంది శక్తిమంతమైన వ్యక్తులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం దళితులను రెచ్చగొట్టేందుకు ఉద్దేశపూర్వకంగా దుష్ప్రచారం చేస్తూ భయాందోళనలు సృష్టిస్తున్నారని మంత్రి ఆరోపించారు. వాస్తవాలు తెలుసుకోకుండా ఇలాంటి ప్రచారాలను నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం తీసుకునే ప్రతి చర్య చట్టబద్ధంగా, పారదర్శకంగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

# ఉత్తమ సేవా పురస్కారం అందుకున్నకార్తీక్ ఫౌండేషన్



**భువనగిరి , సెప్టెంబర్ 20, నేటి శుభోదయ :** తెలంగాణ రాష్ట్రం యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ పట్టణంలోని పి.యస్ పంక్షన్ హాల్ నందు భారత్ రక్తదాన్ సేవా మిషన్ అసోసియేషన్ వారు ఆదివారం దక్షణ భారతదేశం లోని ఐదు రాష్టాలలోని రక్తదాతలకు సామాజిక కార్యకర్తలకు 2026 ఉత్తమ సేవా పురస్కారాలు అందజేశారు.. అందులో భాగంగా బాపట్ల జిల్లా వేమూరు మండలం, కోడిపర్రు గ్రామానికి చెందిన కార్తీక్ ఫౌండేషన్ ఫౌండర్ డా. నందూరి కార్తీక్ ఈ కార్యక్రమంలో పాల్గొని, ప్రముఖుల చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారం 2026 ను అందుకొన్నారు. ఈ కార్యక్రమం లో రక్తదాన్ సేవా మిషన్ అసోసియేషన్ సభ్యులు, వివిధ ప్రాంతాల యన్ జి ఓ ప్రతినిధులు పాల్గొన్నారు.. ఈ పురస్కారం అందుకున్న డా. కార్తీక్ కు తోటి స్నేహితులు, దాతలు, అభిమానులు, ప్రజలు అభినందనలు తెలిపారు.

# శ్రీనివాస నగర్‌లో వైభవంగా గణేష్ ఉత్సవాలుకుంకుమ పూజలు, అన్నదానం.. దాతలకు ఘన సన్మానం

**సూర్యాపేట , సెప్టెంబర్ 20, నేటి శుభోదయ :** కోదాడ పట్టణంలోని 30వ వార్డు శ్రీనివాస నగర్‌లో మదర్ తెరిసా సేవా యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 25వ వార్షిక గణేష్ నవరాత్రి మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా కొనసాగుతున్నాయి.ఉత్సవాల్లో భాగంగా ఏడవ రోజు గణేష్ మండపం వద్ద మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. అనంతరం గణపతికి ప్రత్యేక అలంకరణలు, పూజలు నిర్వహించి భక్తులకు యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి 30వ



వార్డు కౌన్సిలర్ కారింగుల ఉమా అంజన్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.మదర్ తెరిసా సేవా యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ ఉత్సవాలు విజయవంతంగా 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, ఉత్సవాల నిర్వహణకు సహ



కరించిన దాతలను, యూత్ సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో వార్డు పెద్దలు, కాలనీ మహిళలు, యూత్ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణేష్ ఉత్సవాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# మట్టి గణనాథుడిని పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుకుందాం..

- **టీచర్స్ కాలనీలో ఘనంగా రెండో వార్షిక గణేష్ నవరాత్రి ఉత్సవాలు**

**సూర్యపేట, సెప్టెంబర్ 20, నేటి శుభోదయ :** పట్టణంలోని టీచర్స్ కాలనీలో "మట్టి విగ్రహాలను పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుకుందాం" అనే సందేశంతో రెండో వార్షిక గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా ఏడవ రోజు గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు.టీచర్స్ కాలనీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 28వ వార్డు కౌన్సిలర్ తోట జ్యోతి శ్రీనివాస్, 20వ వార్డు కౌన్సిలర్ డాక్టర్ జిల్లేపల్లి నాగేశ్వరరావు పాల్గొని స్వామివారిని దర్శించుకుని అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.మట్టి గణనాథుడిని ప్రతిష్ఠించి పూజించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు తోడ్పడుతున్న గణేష్ ఉత్సవ కమిటీ నియోజకవర్గ అధ్యక్షులు కోడుమూరి ప్రవీణ్,



గౌరవ అధ్యక్షులు చెన్నకేశవరావుతో పాటు కమిటీ సభ్యులను అభినందించి, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం వారిని సన్మానించారు.ఈ సందర్భంగా మహిళలు, కమిటీ సభ్యులు, భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరిపై గణనాథుని కృపాకటాక్షాలు ఉండాలని, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.

# పీజేఆర్ స్టేడియంలో 70వ ఎస్‌జీఎఫ్ క్రీడల్లో విజేతలకు రామప్రభుచే బహుమతుల ప్రదానం..

**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 20, నేటి శుభోదయ :** పాఠశాల స్థాయి జోనల్ క్రీడోత్సవాలు పీజేఆర్ స్టేడియంలో ఘనంగా ముగిశాయి. గత నాలుగు రోజులుగా నిర్వహించిన 70వ ఎస్‌జీ ఎఫ్ క్రీడా పోటీల్లో వివిధ క్రీడా విభాగాల్లో ప్రతిభ కనబరిచి విజయం సాధించిన విద్యార్థులకు బహుమతుల ప్రదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు, అట్టేపల్లి లక్ష్మీనారాయణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అట్టేపల్లి రామప్రభు పాల్గొని విజేతలకు బహుమతులను అందజేశారు. క్రీడాకారులను ప్రోత్సహించే ఉద్దేశంతో బహుమతులను అట్టేపల్లి రామప్రభు స్పాన్సర్ చేశారు.ఈ సందర్భంగా అట్టేపల్లి రామప్రభు మాట్లాడుతూ, క్రీడలు కేవలం శారీరక దారుఢ్యానికే కాకుండా విద్యార్థుల మానసిక ఎదుగుదలకు, ఆత్మవిశ్వాసానికి ఎంతో దోహదపడతాయని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహించడంలో తల్లిదండ్రుల పాత్ర కూడా



ఎంతో ముఖ్యమని అన్నారు.విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన కార్యక్రమాలకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని రామప్రభు తెలిపారు. క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమని, ఓటమిని కూడా క్రీడా స్ఫూర్తితో స్వీకరించి, ఎక్కడ తప్పిదం జరిగిందో తెలుసుకుని తదుపరి పోటీల్లో విజయాన్ని సాధించేలా కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు.బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సిద్దనబోయిన పురుషోత్తం యాదవ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువు, క్రీడలను సమతుల్యంగా కొనసాగిస్తూ తమ భవిష్యత్తుకు బలమైన పునాది వేసుకోవాలని అన్నారు. విద్యార్థుల అభివృద్ధిలో ఉపాధ్యాయుల సూచనలు



ఎంతో విలువైనవని, వారి మార్గదర్శకత్వాన్ని గౌరవించి పాటించాలని సూచించారు.అనంతరం వివిధ క్రీడా విభాగాల్లో విజయం సాధించిన విద్యార్థులు, జట్లకు ముఖ్య అతిథులు బహుమతులు అందజేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సిద్దనబోయిన పురుషోత్తం యాదవ్, అట్టేపల్లి శ్రీరాములు, అట్టేపల్లి పురుషోత్తం, నాగిశెట్టి వినీత్, సయ్యద్ ముజీబ్, మొహమ్మద్ సమీర్, శేఖర్, ప్రశాంత్, ఎస్ జి ఎఫ్ సెక్రటరీ నిర్మల , పి ఇ డి లు జయపాల్ రెడ్డి, కేశవ్ రెడ్డి, మహిపాల్, మహేష్, వెంకట్, అమర్నాథ్ లతో పాటు ఆయా పాఠశాలల పి ఈ టిలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# వర్షాల కోసం సాలార్జంగ్‌పేట ఈద్గా వద్ద ముస్లింల సామూహిక ప్రార్థనలు





**సూర్యాపేట, సెప్టెంబర్ 20, నేటి శుభోదయ :** పట్టణంలోని సాలార్జంగ్‌పేట ఈద్గా వద్ద ముస్లింలు వర్షాల కోసం ప్రత్యేక సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. వర్షాభావ పరిస్థితులు, అధిక వర్షాల కారణంగా ప్రజలు, ముఖ్యంగా రైతులు ఎ దుర్కొంటున్న ఇబ్బందులు తొలగిపోవాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక దువా చేశారు.రాబోయే రోజుల్లో సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలకు సాగునీరు అందడంతో పాటు ప్రజలకు తాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని ప్రార్థించారు. ప్రకృతి వైపరీత్యాల నుంచి మానవాళికి ఉపశమనం కలగాలని, అల్లాహ్ కృప సర్వమానవాళిపై ఉండాలని కోరుతూ మత పెద్దల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని, రైతులకు పంటలు సమృద్ధిగా పండాలని, ప్రకృతి విపత్తుల నుంచి ప్రజలను కాపాడాలని ప్రార్థిస్తూ ముస్లింలు సామూహిక దువాలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మత పెద్దలు, ముస్లిం సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలి

- **ప్రభుత్వ భూములు, నాలాలు, చెరువుల ఆక్రమణలను తొలగించాలి**
- **నిర్లక్ష్య అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలి**
- **జిహెచ్ఎంసి, సిఎంసి, ఎంఎంసీ కమిషనర్లకు దళిత చైతన్య సంఘం వినతి**




**హైదరాబాద్, సెప్టెంబర్ 20, నేటి శుభోదయ :** హైదరాబాద్ నగరం, పరిసర ప్రాంతాల్లో భారీగా పెరుగుతున్న అక్రమ నిర్మాణాలు, ప్రభుత్వ భూముల కబ్జాలు, నాలాలు, చెరువుల ఆక్రమణలపై తక్షణ చర్యలు తీసుకోవాలని దళిత చైతన్య సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ముప్పిడి నవీన్ కుమార్ మాదిగ కోరారు. ఈ మేరకు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జిహెచ్ఎంసి), సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సిఎంసి), మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఎంసి) కమిషనర్లకు వినతిపత్రం సమర్పించారు.హైదరాబాద్ నగరం, పరిసర ప్రాంతాల్లో నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టడం, ప్రభుత్వ భూములను ఆక్రమించడం, నాలాల సహజ ప్రవాహానికి అడ్డంకులు సృష్టించడం, చెరువుల ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ ప్రాంతాల్లో నిర్మాణాలు చేపట్టడం వంటి ఘటనలు తరచూ వెలుగులోకి వస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.ప్రజల నుంచి ఫిర్యాదులు, మీడియా కథనాలు, సామాజిక సంస్థల వినతులు వస్తున్నప్పటికీ కొన్ని ప్రాంతాల్లో అధికారులు సమర్థవంతంగా స్పందించడం లేదనే ఆరోపణలు ఉన్నాయని తెలిపారు. అక్రమ నీర్మాణాలకు విద్యుత్ శాఖ అధికారులు మీటర్లు జారీ చేయడం, జలమండలి అధికారులు తాగునీరు డ్రైనేజ్ కలెక్షన్ ఇవ్వడం అధికారుల అవినీతితో ఆక్రమణలు మరింత పెరిగే అవకాశం ఉందని, దీనివల్ల భవిష్యత్తులో వరదలు, ట్రాఫిక్ సమస్యలు, పర్యావరణ నష్టం వంటి సమస్యలు తీవ్రతరం కావచ్చని ఆందోళన వ్యక్తం చేశారు.అక్రమ నిర్మాణాలకు విద్యుత్, తాగునీరు, మురుగునీటి కనెక్షన్లు, వాణిజ్య అనుమతులు, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్లు (ఓసి) వంటి పౌర సేవలు మంజూరు చేయకుండా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ భూములు, నాలాలు, చెరువులు, ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ ప్రాంతాల్లోని అక్రమ కట్టడాలపై సమగ్ర సర్వే నిర్వహించి ఆక్రమణలను తొలగించాలని విజ్ఞప్తి చేశారు.అలాగే అక్రమ నిర్మాణాలు, ఆక్రమణలకు పాల్పడుతున్న వ్యక్తులు, సంస్థలు, బిల్డర్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు విధుల్లో అవినీతి అక్రమాలకు,నిర్లక్ష్యం వహించిన అధికారులపై శాఖాపరమైన విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ప్రజా ఆస్తుల పరిరక్షణకు ప్రత్యేక పర్యవేక్షణ వ్యవస్థ ఏర్పాటు చేసి నిరంతర తనిఖీలు నిర్వహించాలని కోరారు.ఆక్రమణలపై అధికారులు సకాలంలో స్పందించి చర్యలు తీసుకోకపోతే ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని తెలంగాణ హైకోర్టును ఆశ్రయించి ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలు చేయడంతో పాటు ఇతర చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని నవీన్ కుమార్ మాదిగ తెలిపారు. ప్రభుత్వ భూములు, చెరువులు, నాలాలు, ప్రజా ఆస్తులను పరిరక్షించేందుకు అధికారులు తక్షణమే జోక్యం చేసుకుని సమగ్ర విచారణ చేపట్టాలని ఆయన కోరారు.

# ప్రజల ప్రాణాలతో చెలగాటమా..?

- ఒకే ప్రాంగణంలో ఫుడ్ ప్రాసెసింగ్.. వాటర్ ప్లాంట్.. కెమికల్ ఫ్యాక్టరీ!
- మూడు రకాల కార్యకలాపాలు.. పర్యవేక్షణ మాత్రం ఎక్కడ..?
- అధికారులకు తెలియకుండానే నడుస్తున్నాయా.. తెలిసి కూడా పట్టించుకోవడం లేదా..?
- చివరికి ప్రజా భద్రత ప్రభుత్వానికి పట్టదా..?














**నేటి శుభోదయ, రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్‌మెట్:** ప్రజల ఆరోగ్యం, ఆహార భద్రత, తాగునీటి నాణ్యత, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన ప్రభుత్వ వ్యవస్థలో పర్యవేక్షణ లోపిస్తే దాని ప్రభావం నేరుగా ప్రజలపై పడే ప్రమాదం ఉంటుంది. అబ్దుల్లాపూర్‌మెట్ మండలం తుర్రూర్ గ్రామ పరిధిలోని Survey No.357లో ఒకే ప్రాంగణంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్, వాటర్ ప్లాంట్, కెమికల్/వ్యవసాయ ఇన్‌పుట్ కార్యకలాపాలు కొనసాగుతున్నట్లు కనిపిస్తున్న నేపథ్యంలో.. ఇంతటి భిన్న స్వభావం కలిగిన మూడు కార్యకలాపాలు ఒకే ప్రాంగణంలో ఎలా కొనసాగుతున్నాయి, వాటికి అవసరమైన అనుమతులు ఉన్నాయా, సంబంధిత శాఖలు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించాయా అన్న ప్రశ్నలు ఇప్పుడు తీవ్రంగా చర్చనీయాంశంగా మారాయి.

**ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్.. అధికారులకు తెలియదా?**

ఒకే ప్రాంగణంలో ఫుడ్ ప్రాసెసింగ్‌కు సంబంధించిన కార్యకలాపాలు కొనసాగుతున్నట్లు కనిపిస్తున్న నేపథ్యంలో ఆహార భద్రతకు సంబంధించిన నిబంధనలు ఎంతవరకు అమలవుతున్నాయన్నది ప్రధాన ప్రశ్నగా మారింది. ఆహార పదార్థాల తయారీ, ప్రాసెసింగ్ లేదా ప్యాకింగ్ జరుగుతున్నట్లయితే సంబంధిత ఫుడ్ సేఫ్టీ అనుమతులు, లైసెన్సులు, పరిశుభ్రత ప్రమాణాలు, ముడి పదార్థాల నిల్వ, తయారీ ప్రాంతం పరిస్థితులు, ఉపయోగిస్తున్న నీటి నాణ్యత, తయారైన ఆహార పదార్థాల నిల్వ తదితర అంశాలను సంబంధిత అధికారులు పరిశీలించాల్సి ఉంటుంది. మరి ఈ యూనిట్‌పై ఫుడ్ సేఫ్టీ అధికారులు ఎప్పుడైనా క్షేత్రస్థాయి తనిఖీ నిర్వహించారా, నిర్వహించి ఉంటే అక్కడి పరిస్థితులను రికార్డు చేశారా, నీటి నమూనాలు లేదా ఆహార నమూనాలు సేకరించి పరీక్షించారా, నిబంధనలకు అనుగుణంగా లైసెన్సులు ఉన్నాయా అన్నది ఇప్పుడు అధికారికంగా వెల్లడించాల్సిన అవసరం ఉంది. ఇంతటి కార్యకలాపాలు కొనసాగుతున్నా సంబంధిత ఫుడ్ సేఫ్టీ అధికారులకు తెలియకపోతే వారి పర్యవేక్షణ వ్యవస్థపై ప్రశ్నలు తలెత్తడం సహజమేనని స్థానికులు అంటున్నారు.

**వాటర్ ప్లాంట్.. నీటి భద్రతకు హామీ ఎవరిది?**

ఇదే ప్రాంగణంలో వాటర్ ప్లాంట్ కార్యకలాపాలు కొనసాగుతున్నట్లు కనిపించడం మరింత ఆందోళన కలిగించే అంశంగా మారింది. ప్రజల వినియోగానికి వెళ్లే నీటికి సంబంధించి నాణ్యత, పరిశుభ్రత, శుద్ధి ప్రక్రియ, నిల్వ, ప్యాకింగ్ వంటి అంశాల్లో ఏమాత్రం నిర్లక్ష్యం జరిగినా దాని ప్రభావం వినియోగదారుల ఆరోగ్యంపై పడే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో వాటర్ ప్లాంట్‌కు అవసరమైన అనుమతులు ఉన్నాయా, ప్లాంట్‌లోకి వచ్చే నీటి మూలం ఏమిటి, శుద్ధి అనంతరం నీటి నాణ్యతను ఎప్పటికప్పుడు పరీక్షిస్తున్నారా, సంబంధిత అధికారులు నీటి నమూనాలను సేకరించి పరీక్షించారా, పరీక్షలు జరిగితే వాటి ఫలితాలు ఏమిటి అన్నది స్పష్టమవ్వాల్సి ఉంది. ముఖ్యంగా అదే ప్రాంగణంలో కెమికల్ కార్యకలాపాలు కూడా కొనసాగుతున్నట్లు కనిపిస్తున్న పరిస్థితిలో నీటి ప్లాంట్‌కు సంబంధించి భద్రతా ప్రమాణాలను అధికారులు ప్రత్యేకంగా పరిశీలించారా లేదా అన్నది అత్యంత కీలకమైన అంశంగా మారింది. ప్రజలు తాగే నీటి భద్రతకు సంబంధించిన వ్యవహారం కావడంతో అధికారులు దీనిపై మౌనం వహించకుండా వాస్తవాలను వెల్లడించాల్సిన అవసరం ఉంది.

**మికల్ ఫ్యాక్టరీ.. వ్యవసాయ శాఖ పర్యవేక్షణ ఎక్కడ?**

ఇక ఇదే ప్రాంగణంలో కెమికల్ లేదా వ్యవసాయ ఇన్‌పుట్‌లకు సంబంధించిన కార్యకలాపాలు కొనసాగుతున్నట్లు కనిపిస్తున్న నేపథ్యంలో వ్యవసాయ శాఖతో పాటు సంబంధిత అధికారులు చేపట్టిన పర్యవేక్షణపై కూడా ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కేవీర్ అగ్రి సైన్సస్ పేరుతో ఉన్న బోర్డు, అక్కడ కనిపిస్తున్న కార్యకలాపాల నేపథ్యంలో సంబంధిత అగ్రికల్చర్ అధికారులు, ఏడీఏ స్థాయి అధికారులు ఈ యూనిట్‌ను ఎప్పుడైనా పరిశీలించారా, ఏ ఉత్పత్తులు తయారు చేస్తున్నారు, ఏ ముడి పదార్థాలు ఉపయోగిస్తున్నారు, వాటిని ఎలా నిల్వ చేస్తున్నారు, యూనిట్‌కు ఏ అనుమతులు ఉన్నాయి, అనుమతులు మంజూరు చేసే ముందు స్థల పరిశీలన జరిగిందా అన్నది అధికారిక రికార్డుల ద్వారా తేలాల్సి ఉంది. అదే విధంగా సంబంధిత హెచ్-ఫాస్ అధికారులు తమ పరిధిలో తనిఖీలు నిర్వహించారా, ఉత్పత్తుల నాణ్యత, నిల్వ, భద్రతా ప్రమాణాలను పరిశీలించారా అన్నది కూడా స్పష్టం కావాలి. కెమికల్ సంబంధిత కార్యకలాపాలు జరిగే ప్రాంగణంలోనే ఫుడ్ ప్రాసెసింగ్, వాటర్ ప్లాంట్ కూడా ఉన్నందున మూడు కార్యకలాపాల మధ్య భద్రతా ప్రమాణాలు, వేర్వేరు నిల్వ ప్రాంతాలు, వ్యర్థాల నిర్వహణ, కలుషిత ప్రమాదాల నివారణ వంటి అంశాలపై సంబంధిత అధికారులు సమగ్రంగా పరిశీలన చేశారా అన్నది ఇప్పుడు ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉంది.

**ఒకే ప్రాంగణం.. మూడు కార్యకలాపాలు.. అధికారుల పర్యవేక్షణ ఏది?**

ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్, వాటర్ ప్లాంట్, కెమికల్/అగ్రి ఇన్‌పుట్ యూనిట్ ఒకే ప్రాంగణంలో కొనసాగుతున్నట్లు కనిపిస్తున్నప్పుడు.. ఒక్కో యూనిట్‌కు సంబంధించిన శాఖలు తమ తమ పరిధిలో మాత్రమే కాకుండా సమన్వయంతో మొత్తం ప్రాంగణాన్ని పరిశీలించాల్సిన అవసరం ఉంది. ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆహార భద్రతను, సంబంధిత అగ్రికల్చర్ మరియు ఏడీఏ అధికారులు వ్యవసాయ ఉత్పత్తుల కార్యకలాపాలను, హెచ్-ఫాస్ అధికారులు తమ పరిధిలోని నాణ్యతా ప్రమాణాలను, నీటి సంబంధిత అధికారులు వాటర్ ప్లాంట్ నాణ్యతను, కాలుష్య నియంత్రణ అధికారులు పర్యావరణ అంశాలను, రెవెన్యూ మరియు స్థానిక సంస్థలు భూమి వినియోగం, నిర్మాణాలు, స్థానిక అనుమతులను పరిశీలించాల్సి ఉంటుంది. అయితే ఇన్ని విభాగాల పరిధికి సంబంధించిన కార్యకలాపాలు ఒకే ప్రాంగణంలో కనిపిస్తున్నప్పటికీ వాటిపై సమగ్ర తనిఖీలు జరిగాయా లేదా అన్నదే ఇప్పుడు ప్రధాన ప్రశ్న.

**వ్యవసాయ భూముల్లో భారీ షెడ్లు.. అనుమతులు ఉన్నాయా?**

ఇదే సమయంలో వ్యవసాయ భూముల్లో భారీ షెడ్లు నిర్మించి ఇలాంటి కార్యకలాపాలు నిర్వహిస్తున్నారన్న ఆరోపణలపైనా అధికారులు దృష్టి సారించాల్సి ఉంది. షెడ్ల నిర్మాణానికి అవసరమైన అనుమతులు ఉన్నాయా, భూమి వినియోగానికి సంబంధించి అనుమతులు తీసుకున్నారా, నిర్మాణాలు అనుమతించిన ప్లాన్ ప్రకారమే జరిగాయా, పారిశ్రామిక లేదా వాణిజ్య కార్యకలాపాలకు అవసరమైన అనుమతులు ఉన్నాయా అన్నది రెవెన్యూ, స్థానిక సంస్థలు, సంబంధిత శాఖల రికార్డులను పరిశీలిస్తేనే స్పష్టమవుతుంది. ఒకవేళ అన్ని అనుమతులు నిబంధనల ప్రకారమే ఉన్నట్లయితే అధికారులు వాటిని వెల్లడించడంలో ఎలాంటి సందేహం ఉండాల్సిన అవసరం లేదు.

**మీడియా సంస్థ పేరు వినియోగంపై కూడా స్పష్టత అవసరం**

ఈ వ్యవహారంలో స్థానికంగా ఒక వార్తా దినపత్రిక సంస్థకు ఎల్బీనగర్ జోన్ రిపోర్టర్/ఇన్‌చార్జ్‌గా రజినీ కాంత్ రెడ్డి పేరు ప్రస్తావనకు వస్తున్న నేపథ్యంలో.. ఆయనకు Survey No.357లోని భూమి, షెడ్లు లేదా అక్కడ కొనసాగుతున్న యూనిట్లతో ఏదైనా సంబంధం ఉందా అన్నది పత్రాల ఆధారంగా స్పష్టం కావాల్సి ఉంది. అలాగే ఏదైనా మీడియా సంస్థ పేరు వ్యక్తిగత లేదా వ్యాపార కార్యకలాపాలకు ఉపయోగిస్తున్నారన్న ఆరోపణలు ఉంటే.. సంబంధిత వ్యక్తి వివరణతో పాటు ఆ మీడియా సంస్థ యాజమాన్యం వైపు నుంచి కూడా స్పష్టత రావాల్సిన అవసరం ఉంది. ఈ కథనంలో ప్రస్తావించిన ఆరోపణలు, సందేహాలపై రజినీకాంత్ రెడ్డి వివరణను కోరుతోంది. ఆయన వివరణ అందిన వెంటనే అదే ప్రాధాన్యంతో ప్రచురించడానికి సిద్ధంగా ఉంది.



**ప్రజా భద్రత ప్రభుత్వానికి పట్టదా?**

ప్రజలు తినే ఆహారం ఒకే ప్రాంగణంలో తయారవుతోంది.. ప్రజలు తాగే నీరు అదే ప్రాంగణంలో శుద్ధి అవుతోంది.. అదే ప్రాంగణంలో కెమికల్ లేదా వ్యవసాయ ఇన్‌పుట్‌లకు సంబంధించిన కార్యకలాపాలు కొనసాగుతున్నట్లు కనిపిస్తోంది. ఈ మూడు కార్యకలాపాల మధ్య అవసరమైన భద్రతా ప్రమాణాలు పాటిస్తున్నారా లేదా అన్నది కేవలం ఒక వ్యక్తి లేదా ఒక సంస్థకు సంబంధించిన ప్రశ్న కాదు.. ఇది నేరుగా ప్రజల ఆరోగ్యం, ప్రజల భద్రతకు సంబంధించిన అంశం. ఇలాంటి పరిస్థితుల్లో సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి వాస్తవాలను వెల్లడించాల్సిన బాధ్యత ఉంది.అధికారులకు తెలియకుండానే ఇంతటి కార్యకలాపాలు కొనసాగుతున్నాయంటే ప్రభుత్వ పర్యవేక్షణ వ్యవస్థ ఎక్కడ పనిచేస్తోంది అన్న ప్రశ్న తలెత్తుతుంది. తెలిసీ కూడా తనిఖీలు, చర్యలు లేకపోతే మరింత తీవ్రమైన ప్రశ్నలు ఎదురవుతాయి. అనుమతులు ఉంటే ప్రజల ముందు పెట్టాలి.. నిబంధనల ప్రకారమే కార్యకలాపాలు కొనసాగుతున్నాయని అధికారులు స్పష్టం చేయాలి.. ఉల్లంఘనలు ఉంటే బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి.ప్రజలు తినే ఆహారం.. ప్రజలు తాగే నీరు.. వాటి పక్కనే కెమికల్ కార్యకలాపాలు..

**ఇంత జరిగినా ప్రభుత్వానికి ప్రజా భద్రత పట్టదా..? Survey No.357పై సమగ్ర తనిఖీ ఎప్పుడు..? ప్రజలకు సమాధానం చెప్పేది ఎవరు..?0**

# మండల స్థాయి క్రీడా పోటీల్లో భద్రాచలం జెడ్.పీ.హెచ్.ఎస్. బాలికల ప్రతిభ.

**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 20, నేటి శుభోదయ :** భద్రాచలం జెడ్.పీ.హెచ్.ఎస్. బాలికల పాఠశాలకు చెందిన విద్యార్థినులు మండల స్థాయి క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచి విజయం సాధించారు. భద్రాచలం మండల స్థాయిలో నిర్వహించిన క్రీడా పోటీల్లో పాఠశాల తరపున విద్యార్థిని ప్రణతి రన్నర్, వాలీబాల్, కోకో తదితర క్రీడాంశాల్లో ఉత్సాహంగా పాల్గొని ప్రతిభను చాటింది. ఆయా క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచి మండల స్థాయిలో విజయం సాధించడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా విద్యార్థిని ప్రణతిని పాఠశాల సిబ్బంది అభినందించారు. క్రీడలతో విద్యార్థుల్లో శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, పట్టుదల, సమయస్ఫూర్తి, జట్టు భావన పెంపొందుతాయని వారు పేర్కొన్నారు. చదువుతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు రాణించడం పాఠశాలకు గర్వకారణమని అన్నారు.విజేతగా నిలిచిన ప్రణతిని మండల విద్యాశాఖ అధికారి డెక్కంటి శ్రీనివాస్ రావు, పాఠశాల ప్రిన్సిపాల్‌తో పాటు పీఈటీ సుజాత అభినందించారు. భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో మరిన్ని క్రీడా పోటీల్లో పాల్గొని ఉన్నత స్థాయిలో రాణించాలని వారు ఆకాంక్షించారు. విద్యార్థినుల ప్రతిభను ప్రోత్సహించేందుకు పాఠశాల తరపున అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు.



# పిడుగుపాటుకు పాడి గేదె మృతి

- **ఆదుకోవాలని రైతు విజ్ఞప్తి**

**నిజామాబాద్ రూరల్ సిరికొండ, సెప్టెంబర్ 20, నేటి శుభోదయ :** సిరికొండ మండల పరిధిలోని మైపాల్ తండాలో ఆదివారం మధ్యాహ్నం ఈదురుగాలులు, పిడుగులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఈ క్రమంలో స్థానిక రైతు లింబ్యా నాయక్‌కు చెందిన పాడి గేదెపై పిడుగు పడటంతో అది అక్కడిక్కడే మృతి చెందింది. జీవనాధారమైన గేదె మృతి చెందడంతో తనకు తీవ్ర నష్టం వాటిల్లిందని, దాని విలువ సుమారు రూ. 80,000 పైగా ఉంటుందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మరియు సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, ఆర్థిక సహాయం అందించి తమ కుటుంబాన్ని ఆదుకోవాలని ఆయన వేడుకున్నారు.



# బాలానగర్ గణనాథుడి సేవలో హీరో మంచు మనోజ్.. వినాయకనగర్‌లో అభిమానుల కోలాహలం!



**కూకట్పల్లి , సెప్టెంబర్ 20, నేటి శుభోదయ :** వినాయక చవితి పండగను పురస్కరించుకుని టాలీవుడ్ స్టార్ హీరో మంచు మనోజ్ భక్తిశ్రద్ధలతో విఘ్నేశ్వరుడిని దర్శించుకున్నారు. బాలా నగర్ పరిధిలోని వినాయకనగర్‌లో వెలసిన గణనాథుడి వద్దకు చేరుకున్న ఆయన, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తన మొక్కులు చెల్లించుకున్నారు.యువ హీరో మనోజ్ రాకతో వినాయక నగర్‌లో పండుగ వాతావరణం నెలకొంది. తమ అభిమాన నటుడిని నేరుగా చూసేందుకు యువత, అభిమానులు పెద్ద సంఖ్యలో అక్కడికి తరలివచ్చారు. పూజా కార్యక్రమాల అనంతరం ఉత్సవ నిర్వాహకులు, స్థానిక భక్తులతో కలిసి మనోజ్ కాసేపు సమయాన్ని గడిపారు. ఈ సందర్భంగా ఆయన భక్తులకు, అభిమానులకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు.మంచు మనోజ్ పర్యటన సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికి, శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం మనోజ్ మాట్లాడుతూ — "తెలుగు ప్రజలందరూ ఈ వినాయక చవితి పండుగను భక్తి శ్రద్ధలతో, ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలి" అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నవీన్ ఫాన్స్ అధినేత జి. నవీన్‌కుమార్ కుటుంబ సభ్యులు, ఉత్సవ కమిటీ సభ్యులు కె. రాజు గౌడ్, ఆర్. సతీష్, ఆశిష్, ఆకుల నరేందర్. వేణు గోపాల్, రాము ముదిరాజ్, రిషి యాదవ్, ప్రభారెడ్డి, వినాయకనగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పాశం శ్రీనివాస్, సతీష్, గిరి, పెద్ద సంఖ్యలో స్థానికులు, భక్తులు పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యంతో రహదారిపై 'చెరువు'

- **వర్షం వస్తే చాలు జలమయమవుతున్న ప్రధాన రహదారి**



**చిన్నంబావి , సెప్టెంబర్ 20, నేటి శుభోదయ :** చిన్నంబావి మండల కేంద్రంలోని చిన్నంబావి నుంచి కొల్లాపూర్ వెళ్లే రహదారి రోడ్డుపై చిన్నపాటి వర్షపు నీరు కు చెరువుల తలపిస్తున్న రహదారి. గత కొన్ని సంవత్సరాలుగా ఇదే పరిస్థితి అధికారుల నిర్లక్ష్యంతో మండల కేంద్రంలోని ప్రధాన రహదారి అధ్వానంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొద్దిపాటి వర్షానికే రహదారిపై భారీగా నీరు నిలిచి చెరువును తలపిస్తోంది. రహదారిపై గుంతలు ఏర్పడి వాటిలో వర్షపు నీరు నిలవడంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రహదారికి సరైన డ్రైనేజీ సౌకర్యం లేకపోవడం, నీరు వెళ్లేందుకు మార్గం లేకపోవడంతో వర్షపు నీరు రోజుల తరబడి నిలిచిపోతున్న పరిస్థితి నెలకొంది. దీంతో ద్విచక్ర వాహనదారులు గుంతలు గుర్తించలేక ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రహదారి పక్కనే ఉన్న వ్యాపారులు, స్థానికులు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామ పంచాయతీ అధికారులు, ఎంపీడీవో దృష్టి సారించాలి ప్రజలు ఇబ్బందులు పడుతున్నా సమస్యను పరిష్కరించడంలో సంబంధిత గ్రామ పంచాయతీ అధికారులు, ఎంపీడీవో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారిపై నిలిచిన నీటిని తొలగించి, గుంతలను పూడ్చడంతో పాటు శాశ్వతంగా డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. వర్షం వస్తే రోడ్డా చెరువా తెలియని పరిస్థితి. అధికారులు ఇప్పటికైనా స్పందించాలి అని స్థానికులు కోరుతున్నారు.

# పాశం హనుమంతు గౌడ్ మృతి పట్ల ప్రగాఢ సంతాపం

- **బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుళ్ళ వీరేందర్ గౌడ్**

**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 20, నేటి శుభోదయ :** ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పరిధిలోని మంగళ్‌పల్లి –పటేల్‌గూడ సింగిల్ విండో మాజీ చైర్మన్ పాశం హనుమంతు గౌడ్ మృతి పట్ల బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుళ్ళ వీరేందర్ గౌడ్ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.బుధవారం శ్రీ పాశం హనుమంతు గౌడ్ మృతి చెందిన విషయం తెలుసుకున్న శ్రీ తుళ్ళ వీరేందర్ గౌడ్ ఈరోజు పటేల్‌గూడ గ్రామంలోని వారి నివాసానికి వెళ్లి★ హనుమంతు గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన సతీమణి శ్రీమతి పాశం కలమ్మ, కుమారులు పాశం శ్రీనివాస్ గౌడ్, పాశం సాంబశివుడు గౌడ్, పాశం వెంకటేష్ గౌడ్ తదితర కుటుంబ సభ్యులను పరామర్శించి,తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ సందర్భంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ఆర్థిక శాఖ మంత్రి శ్రీ తుళ్ళ దేవేందర్ గౌడ్ తో పాశం హనుమంతు గౌడ్ కుటుంబానికి ఉన్న సుదీర్ఘ అనుబంధాన్ని తుళ్ళ వీరేందర్ గౌడ్ గుర్తు చేసుకున్నారు.తుళ్ళ దేవేందర్ గౌడ్ కి పాశం హనుమంతు గౌడ్ ప్రధాన అనుచరుడిగా ఉంటూ, తమ కుటుంబంతో ఎంతో సన్నిహితంగా మెలిగారని, వారి మధ్య ఉన్న ఆత్మీయ అనుబంధం, సేవా సంబంధాలను ఎన్నటికీ మరువలేమని పేర్కొన్నారు.హనుమంతు గౌడ్ మృతి కుటుంబానికి, బంధుమిత్రులకు తీరని లోటని వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని ఆకాంక్షించారు.ఈ పరామర్శ కార్యక్రమంలో బీజేపీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై. నారాయణ యాదవ్, మంగళ్‌పల్లి–పటేల్‌గూడ మాజీ సర్పంచ్ మరియు ఆదిభట్ల మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ పొట్టి రాములు, ఇబ్రహీంపట్నం మండల మాజీ ఎంపీపీ దొంకని పద్మ ఈశ్వర్ గౌడ్, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ దొంకని దర్శన్ గౌడ్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మెట్టు దామోదర్ రెడ్డి, పాశం లింగం గౌడ్, పాశం కిషోర్ గౌడ్, ఆదిభట్ల మున్సిపాలిటీ అధ్యక్షులు నరసింహారెడ్డి, జంగయ్య, కిషోర్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





# డిండి ప్రాజెక్టులో గణేష్ నిమజ్జన ఏర్పాట్లు

- **నిమజ్జనానికి వచ్చే భక్తులకు వైద్య శిబిరం ఏర్పాటు -- ఎమ్మార్వో శ్రీనివాస్ గౌడ్**




**డిండి (గుండ్లపల్లి), సెప్టెంబర్ 20, నేటి శుభోదయ :** డిండి మండల పరిధిలోని డిండి ప్రాజెక్టు వద్ద గణేష్ నిమజ్జనానికి అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. నిమజ్జనానికి వచ్చే భక్తులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సౌకర్యాలను కల్పించారు. పోలీసుల సమన్వయంతో నిమజ్జన కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు చేపట్టారు.నిమజ్జన ప్రదేశంలో భక్తుల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు, ప్రాథమిక చికిత్స అందించేలా చర్యలు తీసుకున్నారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే వైద్య సేవలు అందుబాటులో ఉండేలా సిబ్బందిని ఏర్పాటు చేశారు.అధికారులు, పోలీసు సిబ్బంది నిమజ్జన ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ ప్రజలకు పలు సూచనలు చేశారు. నిమజ్జన కార్యక్రమం ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా పూర్తయ్యేలా అధికారులు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో స్థానిక ఎమ్మార్వో శ్రీనివాస్ గౌడ్ ఎస్సై సిహెచ్ బాలకృష్ణ ఆశా వర్కర్లు మరియు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొనడం జరిగింది

# రాక్ టౌన్‌లో ఘనంగా 24వ గణపతి నవరాత్రి ఉత్సవాలు

**నాగోల్, సెప్టెంబర్ 20, నేటి శుభోదయ :** రాక్ టౌన్ 24వ గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రాక్ టౌన్ కమ్యూనిటీ హాల్‌లో ఆదివారం ఉదయం 9 గంటలకు శ్రీ లక్ష్మి గణపతి హోమం, సిద్ధి బుద్ధి గణపతి కళ్యాణం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ఎల్.బి. నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, నాగోల్ మాజీ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్, హాజరై స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రాక్ టౌన్ కమిటీ సభ్యులు మణిపాల్ రెడ్డి, జైపాల్ రెడ్డి,సూర్యనారాయణ, రాంచంద్రా రెడ్డి, సంపత్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, రాధాకృష్ణ, మధుసూదన్ రెడ్డి, లింగా రెడ్డి, ప్రభు, మాజీ అధ్యక్షులు రం రెడ్డి, మాధవ రెడ్డి, అలాగే కాలనీ సభ్యులు కొండల్ రెడ్డి, సీతారామ్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, జగన్ మోహన్,నరేష్ కుమార్, వెంకట్ రెడ్డి, మహేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.అలాగే రాక్ టౌన్ కాలనీ సభ్యులు, మహిళలు, పిల్లలు, పరిసర కాలనీలకు చెందిన భక్తులు, మిత్రులు, శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి సుమారు 2,000 మంది భక్తులు హాజరై అన్నప్రసాదాన్ని స్వీకరించారు.అన్నప్రసాద వితరణకు సహకరించిన శ్రీ బైరెడ్డి కోటి రెడ్డి మరియు గోటేటి కుటుంబరావు గారికి రాక్ టౌన్ కమిటీ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా రాక్ టౌన్ అధ్యక్షులు ఎర్ర వినోద్ రెడ్డి మాట్లాడుతూ, గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.





# స్నేహపూర్వక సమ్మేళనమే ప్రసాద్ పార్టీ

- వైశ్య సంఘం గణేష్ మండపాలను సందర్శించిన ఎమ్మెల్యే ధన్పాల్....






**నిజామాబాద్, సెప్టెంబర్ 20, నేటి శుభోదయ :** వైశ్య సంఘం వినాయక మండపాల్లో నిర్వహించే స్నేహపూర్వక సమ్మేళనమే ప్రసాద్ పార్టీ అని అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ తెలిపారు.నగరంలోని గంజ్ లో గల పట్టణ వైశ్య సంఘంలో "ప్రసాద్ పార్టీ" నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....హిందూ సంస్కృతి సాంప్రదాయాలను ముందుకు నడపడంలో వైశ్యులు ఎల్లప్పుడూ ముందుంటారు అన్నారు.వైశ్యులంతా ఏకతాటిపై నడిచి ఐక్యతతో ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.గత 55 సంవత్సరాలుగా తాను ప్రసాద్ పార్టీకి హాజరవుతున్నానని గుర్తు చేశారు.యువజన సంఘం కమిటీ వినాయకుని ఉత్సవాలను అద్భుతంగా నిర్వహిస్తున్నారని కొనియాడారు.సంఘంలో 82 ఏళ్లుగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించడం ఎంతో గర్వకారణం అన్నారు.భవిష్యత్తులో మరింత అద్భుతంగా ఉత్సవాలని నిర్వహించాలని అన్నారు.కార్యక్రమంలో వైశ్య సేవా సంఘం గణేష్ మండలి అధ్యక్షుడు శివకుమార్ గుప్తా,పట్టణ వైశ్య సంఘం ఇల్లెందుల ప్రభాకర్ గుప్తా,మోటూరి మురళి గుప్తా,అర్వపల్లి పురుషోత్తం గుప్తా,శ్రీనివాస్ గుప్తా,ఆయా అనుబంధ సంఘ ప్రతినిదులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో మహా అన్నదానం

- బోనకల్‌లో శివపార్వతి యూత్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం





**బోనకల్, సెప్టెంబర్ 20, నేటి శుభోదయ :** బోనకల్ గ్రామంలోని విశాలాక్షి కిరాణం సమీపంలో శివపార్వతి యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. వినాయక నవరాత్రుల సందర్భంగా గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బోనకల్ గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి, ఉపసర్పంచ్ బానోతు కొండ హాజరై గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వినాయక నవరాత్రులను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తూ, భక్తులకు అన్నదానం చేయడం ఎంతో సంతోషకరమైన విషయమని అన్నారు. భక్తులకు అన్నం పెట్టడం గొప్ప సేవా కార్యక్రమమని, శివపార్వతి యూత్ సభ్యులు ఐక్యంగా ముందుకు వచ్చి అన్నదానం నిర్వహించడం అభినందనీయమని తెలిపారు.అన్నదాన కార్యక్రమంలో భక్తులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. వినాయకుడి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.అలాగే పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఇకనుంచి మట్టి గణపతి విగ్రహాలను ప్రతిష్ఠించి పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని యూత్ సభ్యులకు సూచించారు. భక్తితో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సహకార సంఘం మాజీ అధ్యక్షులు గుండపనేని సుధాకర్ రావు, మాజీ ఎంపీటీసీ గుగులోతు రమేష్, శివపార్వతి యూత్ సభ్యులు ముక్కాని కిషోర్, ముక్కని బుజ్జి, మరీదు శివకృష్ణ, మల్లెల వెంకటకృష్ణ, మీరా మేస్త్రి, షేక్ పెద్ద మీరా, నర్రెడ్ల వెంకటి, షేక్ నాగుల్ మీరా, జంపాల సాంబ, జంపాల నరసింహారావు, బాదావత్ కాంగ్ తదితరులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఓం గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం

- అన్నదాన కార్యక్రమానికి సుమారు2500 మందికి పైగా భక్తులు రాక





**నాగోల్, సెప్టెంబర్ 20, నేటి శుభోదయ :** ఓం గణేష్ యూత్ అసోసియేషన్ నాగోల్ బండ్లగూడ ఆనంద్ నగర్ ఆధ్వర్యంలో గత ఆరు సంవత్సరాల నుంచి గణేష్ ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. ఆదివారం అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 2500 మందికి పైగా భక్తులు హాజరై అన్నప్రసాదాన్ని స్వీకరించారు. బుధవారం నాడు వినాయక నిమజ్జనం ఉంటుందని లడ్డువేలం పాటకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని నిర్వాహకులు కోరారు.

# గణేష్ నిమజ్జనం వెంకటరమణ కాలనీ వ్యవస్థాపకుడు వెదిరె వెంకటరమణరెడ్డి, వైయస్సార్ మాధగోని జంగయ్యగౌడ్

- వెంకటరమణ కాలనీ అభివృద్ధి కోసం నావంతు సహకారం వెదిరె వెంకటరమణరెడ్డి



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 20, నేటి శుభోదయ :** మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో వినాయక చవితి గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వెంకటరమణ కాలనీ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణనాథుడి నిమజ్జనం వేడుకల్లో పాల్గొని వినాయకుడికి ప్రత్యేకపూజలు చేసిన వెంకటరమణ కాలనీ వ్యవస్థాపకుడు వెదిరె వెంకట ర మణ రెడ్డి వైయస్సార్ మాధగోని జంగయ్యగౌడ్ ఈసందర్భంగా వెదిరె వెంకటరమణరెడ్డి మాట్లా డుతూ కాలనీ అభివృద్ధి కోసం నావంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది అని అన్నారు మఅ నంతరం వెంకటరమణ కాలనీ కమిటీ ఆధ్వర్యంలో వెదిరె వెంకటరమణ రెడ్డిని శాలువాతో ఘ నంగా సన్మానించి ఆ గణనాథుడి ప్రసాదం అందజేశారు అనంతరం వెంకటరమణ కాలనీ కమి టీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు కార్యక్రమంలో వెంకటేశ్వరనగర్ కాల నీ పెద్దలు కొల్లోజు జంగాచారి వెంకటరమణ కాలనీ అసోసియేషన్ కమిటీ సభ్యులు రావుల బీ రయ్య బుడిగల జంగయ్య కోరే బీరప్ప చిందం మల్లయ్య చిందం వెంకటయ్య లొంగరి దాసు దోమ సత్తయ్య రావుల వెంకటయ్య రావుల పర్వతాలు రావుల మల్లయ్య దొడ్డి ఐలయ్య కోరే శ్రీశైలం శ్రీకాంత్ చిందం సురేష్ దొడ్డి జంగయ్య కాలనీ వాసులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొ న్నారు.

# గణపతి హోమంలో మంత్రి శ్రీధర్‌బాబు





**మంథని, సెప్టెంబర్ 20, నేటి శుభోదయ :** మంథని మున్సిపల్ పరిధిలోని రావుల చెరువుకట్ట హనుమాన్ ఆలయంలో ఏర్పాటు చేసిన గణనాథుని వద్ద రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదివారం గణపతి హోమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలు, పెద్దపల్లి, భూపాలపల్లి జిల్లాల ప్రజలు, రాష్ట్ర ప్రజలకు గణేష్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, వారు కోరుకున్న కోరికలు నెరవేరాలని, విఘ్నేశ్వరుని ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. సంక్షేమంతో పాటు అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి పేర్కొన్నారు. సింగరేణి ప్రాంతాల్లో దీర్ఘకాలంగా నివాసం ఉంటున్న వారికి పట్టాల మంజూరుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గోదావరిఖని, మంచిర్యాల, మందమర్రి, కొత్తగూడెం, ఇల్లందు తదితర ప్రాంతాల్లో మిగిలి ఉన్న సింగరేణి స్థలాల సమస్యల పరిష్కారానికి కమిటీ ఏర్పాటు చేసి పట్టాల ప్రక్రియను వేగవంతం చేయాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశించారని చెప్పారు.గ్రామీణ ప్రాంతాల్లో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లను అందించి, నిర్మాణాలు పూర్తయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# మండల అభివృద్ధికి ఎమ్మెల్యే కు వినతి





**షాబాద్, సెప్టెంబర్ 20, నేటి శుభోదయ :** షాబాద్ మండల అభివృద్ధికి అవసరమైన పలు ముఖ్యమైన అంశాలను పరిష్కరించాలని కోరుతూ ZPHS ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేవెళ్ల శాసనసభ్యులు యాదయ్యను కలిసి విన తిప త్రం స మ ర్పించారు. షాబాద్ మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు చేయడంతో పాటు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా పెంచాలని వారు కోరారు. అదేవిధంగా మండలంలో ఏటీసీ సెంటర్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో మండల ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బాలరాజు, శ్రీనివాసచారి, సత్యం, హరీ కుమార్,రాంచంద్రయ్య, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# లట్టుపల్లి నరహరిరెడ్డి మృతదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**తలకొండపల్లి, సెప్టెంబర్ 20, నేటి శుభోదయ :** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం పరిధిలోని పడకల్ గ్రామానికి చెందిన ఆమనగల్లు పంచాయతీ సమితి మాజీ అధ్యక్షుడు, మాజీ మార్కెట్ చైర్మన్, పడకల్ మాజీ సర్పంచ్ లట్టుపల్లి నరహరిరెడ్డి వృద్ధాప్యంతో మృతి చెంగారు.ఈ విషయం తెలుసుకున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆదివారం హైదరాబాదులోని ఆయన నివాసంలో నరహరి రెడ్డి భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కాంగ్రెస్ పార్టీకి,ఆమనగల్లు పూర్వపు పంచాయతీ సమితి ప్రాంతానికి నరహరెడ్డి అందించిన సేవలను వారు కొనియాడారు.వారి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు అని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు.నివాళులర్పించిన వారిలో తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసు శ్రీనివాస్ రెడ్డి ,ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ్మా, డిసిసి ఉపాధ్యక్షుడు గూడూరు శ్రీనివాస్ రెడ్డి,తలకోండపల్లి మాజీ అధ్యక్షుడు డోకూరు ప్రభాకర్ రెడ్డి,పడకల్ సర్పంచ్ డోకూరు సునీత ప్రభాకర్ రెడ్డి,తలకొండపల్లి పిఎసిఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి ,బ్లాక్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రమాదేవి, నాయకులు జయ పాల్ రెడ్డి, కసిరెడ్డి రామిరెడ్డి, జూలూరు రమేష్, సురెందర్ రెడ్డి,ఓంకారం, గూడూరు గోపాల్ రెడ్డి , ఇంద్రకంటి రాఘవేందర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా గణనాథుడి నిమజ్జనం



**షాబాద్, సెప్టెంబర్ 20, నేటి శుభోదయ :** షాబాద్ గ్రామంలో ఛత్రపతి శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయకుడి నిమజ్జన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.నిమజ్జనానికి ముందు నిర్వహించిన లడ్డూ వేలంపాట ఉత్సాహభరితంగా సాగింది. ఈ వేలంపాటలో గ్రామానికి చెందిన మాచమోని వెంకటయ్య రూ.75,000లకు లడ్డూను కైవసం చేసుకున్నారు.అనంతరం గణనాథుడిని ప్రత్యేకంగా అలంకరించి, భక్తులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని మేళతాళాల నడుమ శోభాయాత్రగా తరలించి,షాబాద్ చెరువు వద్దకు చేరుకున్న అనంతరం భక్తిశ్రద్ధల మధ్య గణనాథుడి నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేపట్టారు.ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు, యువకులు,గ్రామస్తులు పాల్గొన్నారు

# విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలకు శుభం కలగాలి విష్ణువర్ధన్ యాదవ్





**తలకొండపల్లి, సెప్టెంబర్ 20, నేటి శుభోదయ :** హలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలోని శ్రీ భవానీమాత ఆలయంలో ప్రతిష్ఠించిన శ్రీ విఘ్నేశ్వర మహారాజ్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈనాడు విలేఖరి సీహెచ్ విష్ణువర్ధన్ యాదవ్ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.ఈ సందర్భంగా విష్ణువర్ధన్ యాదవ్ మాట్లాడుతూ..విఘ్నేశ్వరుడు విఘ్నాలను తొలగించే దేవుడని, ప్రతి శుభకార్యానికి ముందుగా గణపతిని పూజించడం మన సంప్రదాయమని తెలిపారు. అనంతరం అంబేద్కర్ యూత్ అసోసియేషన్ సభ్యులు ప్రతిష్టించిన గణపతి కి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి గణనాథుడి ఆశీస్సులతో గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. భక్తిశ్రద్ధలతో ఉత్సవాలను నిర్వహించడం అభినందనీయమన్నారు.కార్యక్రమంలో యువ నాయకుడు వానరాసి వెంకటేష్, మాదాయపల్లి సర్పంచ్ సుధాకర్, మాజీ ఎంపీటీసీ అంబాజీ,శివ విజయ్ కుమార్,వార్డ్ సభ్యులు,శేఖర్ యాదవ్,ఆంజనేయులు,శ్రీశైలం,సుభాన్,దుబ్బ ఎల్లమ్మ,శ్రీ భవానీమాత ఉత్సవ కమిటీ సభ్యులు,అంబేద్కర్ యూత్ అసోసియేషన్ కమిటీ సభ్యులు చురుగ్గా పాల్గొని భక్తులకు అన్నదాన ఏర్పాట్లు చేశారు.

# చత్రపతి శివాజీ యూత్ అసోసియేషన్ నిర్వాహకులు తోట మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా వినాయక చవితి వేడుకలు




**చైతన్యపురి, సెప్టెంబర్ 20, నేటి శుభోదయ :** చైతన్యపురి డివిజన్ మారుతి నగర్ లో చత్రపతి శివాజీ యూత్ అసోసియేషన్ నిర్వాహకులు చైతన్యపురి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తోట మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకల్లో భాగంగా శనివారం నాడు ఎంతో ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద గుప్తా, మాజీ కార్పొరేటర్ విటల్ రెడ్డి, బి.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు శివ ప్రకాష్ , బొగ్గారపు శరత్ చంద్ర, వరుణ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కాలనీవాసులు, కొత్తపేట యాదవ సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, ఉపాధ్యక్షులు సురేష్ యాదవ్, గోపాల్ యాదవ్, రాము యాదవ్, విజయ్ కుమార్, తిరుపతిరావు, పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆ వినాయకుడి దయవల్ల ప్రజలందరూ బాగుండాలని కోరారు. ఇంత ఘనంగా వినాయక చవతి వేడుకలు నిర్వహిస్తున్న అసోసియేషన్ నిర్వాహకులు తోట మహేష్ యాదవ్, వారి అసోసియేషన్ సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు తోట మహేష్ యాదవ్ మాట్లాడుతూ గత 20 ఏళ్ల నుండి ఇక్కడ వినాయకుడిని నెలకొల్పి ఘనమైన పూజలు, అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. ఈయన తన కార్యక్రమంలో దాదాపుగా 2 వేలకు పైగా పాల్గొన్నట్లు తెలిపారు. ఆ విగ్నేశ్వరుడి ఆశీర్వాదాలు అందరిపై ఉండి సుఖశాంతులతో జీవించాలని కోరారు.

# పినపాక బృందావనం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా గణనాధుని నిమజ్జనం!

- **గణపతి బప్పా మోరియా నామస్మరణతో మారుమోగిన పినపాక వీధులు**





**పినపాక, సెప్టెంబర్ 20, నేటి శుభోదయ :** పినపాక గ్రామంలో వినాయక చవితి పంచమి రాత్రుల ఉత్సవాలు అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక శోభతో ముగిశాయి. గ్రామంలోని బృందావనం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి మండపంలో పంచమి రాత్రుల పాటు విశేష పూజలు నిర్వహించారు. చివరి రోజున గణనాథుని నిమజ్జన మహోత్సవాన్ని ఊరంతా పండుగ వాతావరణంలో, అంగరంగ వైభవంగా చేపట్టారు.సన్నిహితులు, గ్రామస్తుల కోలాహలం మధ్య ప్రారంభమైన శోభాయాత్రలో యువకుల నృత్యాలు, సన్నాయి మేళాలు, తీన్మార్ డప్పుల వాయిద్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భక్తుల జయ జయ ధ్వానాలు, "గణపతి బప్పా మోరియా" నినాదాలతో పినపాక వీధులన్నీ మారుమోగిపోయాయి.

**పోటీపడి వేలం పాటలు:**
నిమజ్జనానికి ముందు మండపం వద్ద నిర్వహించిన స్వామివారి లడ్డూ, కలశం వేలం పాటలు భక్తుల ఉత్సాహాన్ని మరింత పెంచాయి లడ్డూ వేలం పాటను గాజర్ల స్వరూప దంపతులు రూ. 12,500 కు దక్కించుకున్నారు స్వామివారి పవిత్ర కలశాన్ని ఉప్పలూరి అమరేష్ రూ.9,700 లకు పాడుకుని సొంతం చేసుకున్నారు.

**ఘనంగా అన్నదాన కార్యక్రమం:**
వేడుకల సందర్భంగా భక్తులకు, ఉత్సవ కమిటీ సభ్యులకు గాజర్ల స్వరూప దంపతులు అన్నదాతలుగా వ్యవహరించి, అన్నదాన కార్యక్రమాన్ని స్వయంగా నిర్వహించారు. స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందజేశారు.అనంతరం గ్రామ ప్రజలు, కాలనీవాసులు, మహిళలు చిన్నారులు భారీ సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని, వీడ్కోలు పలుకుతూ నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఉత్సవ కమిటీ ప్రతినిధులు, యువకులు ఈ వేడుకల నిర్వహణలో కీలక పాత్ర పోషించారు.

# పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసిన జిల్లా లీగల్ సెల్ చైర్మన్ గడ్డల రాజేష్



**మిడ్జిల్, సెప్టెంబర్ 20, నేటి శుభోదయ :** తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్‌ను జిల్లా లీగల్ సెల్ చైర్మన్ రాజేష్ హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పీసీసీ అధ్యక్షుడిగా రెండేళ్లు పూర్తి చేసుకున్న మహేష్ కుమార్ గౌడ్‌కు రాజేష్ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం నియోజకవర్గం లోని కాంగ్రెస్ పార్టీ పరిస్థితులు, పార్టీ బలోపేతం తదితర అంశాలపై ఇరువురు చర్చించారు. ముఖ్యంగా పార్టీ కోసం ఎన్నో సంవత్సరాలుగా కష్టపడి పనిచేస్తున్న సీనియర్ నాయకులు, కార్యకర్తలను గుర్తించి వారికి తగిన ప్రాధాన్యత కల్పించాలని రాజేష్ కోరారు.రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో పార్టీ కోసం నిరంతరం పనిచేస్తున్న నాయకులు, కార్యకర్తలకు అవకాశాలు కల్పించాలని పీసీసీ అధ్యక్షుడిని ఆయన కోరారు. గ్రామస్థాయి నుంచి పార్టీ కోసం పనిచేస్తున్న వారికి రాజకీయంగా ఎదిగే అవకాశం కల్పిస్తే పార్టీ మరింత బలోపేతం అవుతుందని రాజేష్ వివరించారు.నియోజకవర్గంలోని స్థానిక సమస్యలు, పార్టీ కార్యకలాపాలు, నాయకులు–కార్యకర్తల మధ్య సమన్వయం వంటి అంశాలను కూడా ఈ సందర్భంగా చర్చించినట్లు తెలిపారు. పార్టీ కోసం కష్టపడుతున్న ప్రతి ఒక్కరినీ గుర్తించి వారి సేవలకు తగిన గుర్తింపు ఇవ్వాల్సిన అవసరం ఉందని రాజేష్ పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పని చేస్తున్నారని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ శ్రేణులు ఐక్యంగా పనిచేసేలా అవసరమైన ప్రోత్సాహం కల్పించాలని ఆయన కోరారు.

# ప్రముఖ వ్యాపారవేత్త మహమ్మద్ సేట్ మృతికి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సంతాపం

- **కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే**





**పినపాక, సెప్టెంబర్ 20, నేటి శుభోదయ :** ప్రముఖ వ్యాపారవేత్త మహమ్మద్ సేట్ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.మహమ్మద్ సేట్ మృతి పట్ల ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, వారికి తన ప్రగాఢ సానుభూతి ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు కురం రవి ముదిరాజ్, జిల్లా ముఖ్య నాయకులు దొబ్బల వెంకటప్పయ్య, శివ సైదులు, జీవి, రాష్ట్ర నాయకులు సామా శ్రీనివాస రెడ్డి, మైనారిటీ అధ్యక్షులు రహీం పాషా, సర్పంచులు కలబోయిన మాధవరావు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణనాథుడి నిమజ్జనం



**షాబాద్, సెప్టెంబర్ 20, నేటి శుభోదయ :** షాబాద్ గ్రామంలో ఛత్రపతి శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయకుడి నిమజ్జన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.నిమజ్జనానికి ముందు నిర్వహించిన లడ్డూ వేలంపాట ఉత్సాహభరితంగా సాగింది. ఈ వేలంపాటలో గ్రామానికి చెందిన మాచమోని వెంకటయ్య రూ.75,000లకు లడ్డూను కైవసం చేసుకున్నారు.అనంతరం గణనాథుడిని ప్రత్యేకంగా అలంకరించి, భక్తులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని మేళతాళాల నడుమ శోభాయాత్రగా తరలించి,షాబాద్ చెరువు వద్దకు చేరుకున్న అనంతరం భక్తిశ్రద్ధల మధ్య గణనాథుడి నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేపట్టారు.ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు, యువకులు,గ్రామస్తులు పాల్గొన్నారు

Printed Published and Owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao, RNI Title Code :- RNI TELTEL/2024/89620

# లింగోజిగూడ డివిజన్ నందు కాలనీ అసోసియేషన్ సభ్యులతో ఆత్మీయ సమావేశం



**లింగోజిగూడ, సెప్టెంబర్ 20, నేటి శుభోదయ :** లింగోజిగూడ డివిజన్ పరిధిలోని కొత్తకాపు యాదవరెడ్డి గార్డెన్స్‌లో పలు కాలనీల అధ్యక్షులు,కార్యవర్గ సభ్యులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎల్బీనగర్ శాసన సభ్యులు శ్రీ.దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా పలు కాలనీ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ.. ఎల్బీనగర్ నియోజక వర్గంలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి గారి కృషితో అనేక అభివృద్ధి కార్యక్రమాలు పూర్తయ్యాయని గుర్తు చేశారు.ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ,వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా కొన్ని కాలనీలలో డ్రైనేజీ సమస్యలు,రోడ్ల మరమ్మతులు వంటి సమస్యలు ఇంకా ఉన్నాయని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.ఆయా సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి కాలనీ అసోసియేషన్ సభ్యులతో మాట్లాడి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు.ఇట్లు మీ తిలక్ రావు, లింగోజిగూడ బారసా మాజీ అధ్యక్షులు

# గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలి

## : పోచారం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సామల సందీప్ రెడ్డి



**ఘట్కేసర్, సెప్టెంబర్ 20, నేటి శుభోదయ :** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్కేసర్ సర్కిల్ అన్నోజిగూడ మిత్రానగర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణపతి మండపాన్ని పోచారం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సామల సందీప్ రెడ్డి సందర్శించారు. అనంతరం గణపయ్యకు సందీప్ రెడ్డి ప్రత్యేక పూజలు చెయ్యగా నిర్వాహకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా సందీప్ రెడ్డి మాట్లాడుతూ... నవరాత్రుల పాటు గణపతి దేవుణ్ణి పూజించి అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని పిలుపునిచ్చారు. ఉత్సవాలలో భాగంగా చిన్నారులు పయ్యావుల శ్రీజ, పయ్యావుల శ్రీఘ్నశ్రీ లు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహూతులను అలరించగా, సామల సందీప్ రెడ్డి చిన్నారులను శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమం లో అసోసియేషన్ సలహాదారులు, మాజీ వార్డ్ మెంబర్ పయ్యావుల లక్ష్మి జానకిరాములు, అధ్యక్షులు పయ్యావుల సంతోష్ , ప్రధాన కార్యదర్శి ఇల్లేందుల ఆంజనేయులు గుప్తా, ఉపాధ్యక్షులు జంపాల వీరేశం , కోశాధికారి ప్రొద్దుటూరు వెంకటేశం గుప్తా, జాయింట్ సెక్రటరీ పయ్యావుల ప్రశాంత్, ఉత్సవ కమిటీ కన్వీనర్ పయ్యావుల సతీష్, కో కన్వీనర్లు మంగలి అనిల్,కొలనుపాక ప్రభాకర్, తనోజ్ కుమార్, మహేష్, శ్రీను, వరుణ్ కమిటీ కార్యదర్శులు రాసకచుల జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా లక్ష్మి గణపతి హోమం నవరాత్రి ఉత్సవాలు

## -ఘనంగా అన్నదాన కార్యక్రమం..1500 వందల మందికి పైగా భక్తుల రాక





**చైతన్యపురి, సెప్టెంబర్ 20, నేటి శుభోదయ :** శ్రీ లక్ష్మి గణపతి దేవాలయం ప్రభాత్ నగర్ లో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. దానిలో భాగంగా శ్రీ లక్ష్మి గణపతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గత 20 సంవత్సరాల నుంచి శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని ట్రస్ట్ బోర్డు సభ్యులు సురేందర్ రెడ్డి, గుణగంటి సుధాకర్, తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం లక్షి గణపతి హోమం, అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ అన్న ప్రసాద వితరణకి 1500 మంది పైగా భక్తులు హాజరైనట్లు తెలిపారు. ఈ బుధవారం నిమజ్జన ఉత్సవాలు ఉంటాయని లడ్డూ వేలం పాట జరుగుతుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు సత్యనారాయణ, సుధీర్ రెడ్డి, వర కుమార్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు

# వెల్జాల్ లో మట్టి బాల గణపతి నిమర్జన ఉత్సవాలు

**తలకొండపల్లి, సెప్టెంబర్ 20, నేటి శుభోదయ :** తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలోని 3వ వార్డులో బాల గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో చిన్నారులు మట్టి గణనాథుడిని ప్రతిష్ఠించి నవరాత్రుల పాటు భక్తిశ్రద్ధలతో పూజలు,ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. గణపతి నవరాత్రుల్లో ప్రతిరోజూ చిన్నారులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి పూజలు, హారతులు నిర్వహించారు.వినాయకుడు విఘ్నాలను తొలగించే దేవుడిగా భక్తుల విశ్వాసం. విద్య, జ్ఞానం, ఐశ్వర్యం, శుభకార్యాలకు విఘ్నేశ్వరుడి ఆశీస్సులు లభిస్తాయని భక్తులు నమ్ముతారు. పర్యావరణ పరిరక్షణను దృష్టిలో పెట్టుకుని మట్టి గణపతిని ప్రతిష్ఠించడం ద్వారా ప్రకృతిని కాపాడాలనే సందేశాన్ని చిన్నారులు అందించారు. నవరాత్రుల సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు.ఆదివారం గణనాథుడి లడ్డూ వేలం పాటను ఉత్సాహంగా నిర్వహించగా.. తిరుమణి సుధాకర్ గౌడ్ కుమారుడు లడ్డూను వేలం పాటలో సొంతం చేసుకున్నారు.లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకోవడం అదృష్టంగా భావిస్తున్నామని ఆయన తెలిపారు.అనంతరం గణేష్ నిమజ్జన కార్యక్రమానికి సహకరించిన దాతలను బాల గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.చిన్నారులు ఐక్యంగా ఉండి భక్తి, సేవాభావంతో గణేష్ ఉత్సవాలను నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తిరుమణి రాఘవేందర్ గౌడ్,తిరుమణి రవి గౌడ్, విజయ్ యాదవ్, ఆయిల్ శ్రీశైలం గౌడ్,దుళ్ల శ్రీశైలం,ఆరిఫ్, సాయి, రామ్,గుంత రవి, చింతకాయల





రాము,ఆయిల్ అనిల్ గౌడ్, నీరడి సుధాకర్, రాధాకృష్ణ, శ్రీతన్ గౌడ్, సాన్విత్ గౌడ్,శాన్విక,సోను, షేని రిత్విక్, కార్తీక్, అమ్ములు,మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్దలతో ఘనంగా గణేష్ నిమజ్జనం





**షాద్‌నగర్, సెప్టెంబర్ 20, నేటి శుభోదయ :** షాద్‌నగర్ పట్టణంలోని న్యూ సిటీ కాలనీలో గల ఏమిగో ఎలైట్ అపార్ట్‌మెంట్‌లో ప్రతిష్ఠించిన వినాయకుడి నిమజ్జన కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.గణేష్ ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన లడ్డూ వేలంపాట ఉత్సాహ భరితంగా సాగింది. అపార్ట్‌మెంట్‌కు చెందిన రమణ రూ.16,000లకు లడ్డూను వేలంపాటలో కైవసం చేసుకున్నారు.అనంతరం వినాయకుడిని ప్రత్యేకంగా అలంకరించి, భక్తులు, అపార్ట్‌మెంట్ వాసులు భారీగా పాల్గొని మేళతాళాలతో ర్యాలీగా తరలించి షాబాద్ చెరువులో గణనాథుడి నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు "గణపతి బప్పా మోరియా" అంటూ నినాదాలు చేస్తూ స్వామివారికి ఘనంగా వీడ్కోలు పలికారు.

# బ్లడ్ బ్యాంకులో ఏసీ ఏర్పాటు

- ప్రజా సమస్యలపై పోరాటానికి స్పందన: డాక్టర్ రాజశేఖర్ రెడ్డి





**వికారాబాద్, సెప్టెంబర్ 20, నేటి శుభోదయ :** వికారాబాద్: వికారాబాద్ ఏరియా ఆసుపత్రిలోని బ్లడ్ బ్యాంకులో ఏసీ ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన సౌకర్యాలపై అధికారులు దృష్టి సారించారు. ఇటీవల బ్లడ్ బ్యాంకు నిర్వహణలోని సమస్యలను బీజేపీ రాష్ట్ర మెడికల్ సెల్ కన్వీనర్ డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి అధికారుల దృష్టికి తీసుకెళ్లి, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందేలా మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. అనంతరం బ్లడ్ బ్యాంకులో ఏసీ ఏర్పాటు చేయడం, డీఎంహెచ్‌ఓ ఆసుపత్రిని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించడం తమ పోరాటానికి స్పందనగా భావిస్తున్నామని ఆయన తెలిపారు.నాలుగు రోజుల క్రితం ఆసుపత్రిని సందర్శించిన రాజశేఖర్ రెడ్డి బ్లడ్ బ్యాంకు నిర్వహణను పరిశీలించి, అత్యవసర సమయాల్లో రక్తం కోసం వచ్చే రోగులకు ఇబ్బందులు లేకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని కోరారు. 2012లో తాను ఏరియా ఆసుపత్రి ఇన్‌చార్జి సూపరింటెండెంట్‌గా పనిచేసిన సమయంలో వికారాబాద్‌లో తొలిసారిగా బ్లడ్ బ్యాంకు ఏర్పాటు చేయించినట్లు ఆయన పేర్కొన్నారు.జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాల, ఏరియా ఆసుపత్రిలో నిబంధనల ప్రకారం అవసరమైన వైద్య సదుపాయాలను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని రాజశేఖర్ రెడి కోరారు. ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లే సమయంలో తమను పోలీసులు అరెస్ట్ చేశారని, పాత్రికేయుల ఫోన్లలోని వీడియోలను తొలగించారన్న ఆరోపణలు కూడా ఆయన ప్రస్తావించారు. ఈ ఆరోపణలపై అధికారుల వివరణ రావాల్సి ఉంది. వైద్య సేవల మెరుగుదల కోసం తమ పోరాటం కొనసాగుతుందని రాజశేఖర్ రెడ్డి తెలిపారు.

# రాష్ట్ర గిరిజన సంఘం మహాసభలను విజయవంతం చేయాలి



**వికారాబాద్, సెప్టెంబర్ 20, నేటి శుభోదయ :** వికారాబాద్ జిల్లా కుల్కచర్ల: తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర నాలుగో మహాసభలను విజయవంతం చేయాలని గిరిజన సంఘం జిల్లా కమిటీ నాయకులు పిలుపునిచ్చారు. కుల్కచర్లలో గిరిజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు శీను నాయక్, కార్యదర్శి వెంకట్ రాములు మాట్లాడారు.హైదరాబాద్‌లో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు జాటోతు నాయక్ స్ఫూర్తితో రాష్ట్ర గిరిజన సంఘం నాలుగో మహాసభలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహాసభలకు గిరిజనులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.గిరిజన తండాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంతో పాటు తండా పంచాయతీలను రెవెన్యూ గ్రామాలుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. కాసులో ఉన్న గిరిజనులకు భూ పట్టాలు ఇవ్వాలని, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. బండవెల్కిచర్ల గిరిజన బాలుర వసతి గృహంలో వాచ్‌మెన్, స్లీపర్, కాజువాలిటీ కార్మికులను నియమించాలని, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని జిల్లా అధికారులను కోరారు.ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు దశరథ్, సహకార కార్యదర్శి రామచంద్ర నాయక్, మండల నాయకులు రవి, వినోద్ కుమార్, సునీల్, గాంగ్య నాయక్, రఘు, బాలు, గోపాల్, శంకర్, సర్పంచులు రవి, రాజు, మండల అధ్యక్షుడు గోపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ జర్నలిస్టు జేఏసీ 9 జిల్లాల అధ్యక్షుల నియామకం..

- **ఉత్తర్వులు జారిచేసిన జేఏసీ చైర్మన్ తొగరి కరుణాకర్**

**మంథని, సెప్టెంబర్ 20, నేటి శుభోదయ :** తెలంగాణ జర్నలిస్టు జేఏసీ నుండి 9 జిల్లాల అధ్యక్షులుగా నియమితుల య్యారు. రాష్ట్ర జేఏసీ చైర్మన్ తొగరి కరు ణాకర్, ఆదేశాల మేరకు సూర్యాపేట జిల్లా నుండి కంపాటి శ్రీనివాసరావు, మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులుగా విస్లావత్ దశరథ్, వనపర్తి జిల్లా అధ్యక్షు లుగా జి. రవి, ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా గుగులోతు బావుసింగ్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులుగా బానోతు రవీంద్రనాథ్, వరంగల్ జిల్లా అధ్యక్షు లుగా వల్లి ప్రశాంత్, నిర్మల్ జిల్లా అధ్యక్షు లుగా చింతపండు నర్సయ్య, నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులుగా అబ్బా కరు ణాకర్, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షు లుగా రెడ్డిమల్ల సత్యంలను నియమిస్తు న్నట్లు రాష్ట్ర కమిటీ ఉత్తర్వులు జారీ చేశారు. సమాజ సేవ కోసం అటు ప్రభు త్వానికి ఇటు ప్రజలకు వారధిగా ఉంటూన్న జర్నలిస్టులకు సమతుల్య న్యాయం జరగడం లేదని, అలాగే వివిధ శాఖలకు ఎమ్మెల్సీలు ఉన్నట్లే జర్నలిస్టుల కూడా గవర్నర్ కోటాలో మూడు ఎమ్మెల్సీలు ఇవ్వాల్సిందేనని చైర్మన్ ఉత్తర్వులో పేర్కొన్నారు. జర్నలిస్టుల సమ స్యలపై శాసనమండలిలో గళం వీప్పేందుకు గవర్నర్ కోటాలో మూడు ఎమ్మెల్సీలు ఇచ్చినట్లయితే జర్నలిస్టులకు సమన్వయ న్యాయం జరుగుతుందని అన్నారు. ఎమ్మెల్సీ సాధనే లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులందరూ తెలంగాణ జర్నలిస్టు జాయింట్ యాక్షన్ కమిటీ లో (జేఏసీలో) చేరాలని పిలుపునిచ్చారు. త్వరలో జరిగే హైదరాబాద్ కేంద్రంగా జర్నలిస్టుల సమరభేరి కార్యక్రమంలో పెద్ద ఎత్తున జర్నలిస్టులు పాల్గొని మన డిమాండ్లు నెరవేరేవరకు పోరాటం చేయాలని తెలిపారు. మాపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పజెప్పిన జేఏసీ చైర్మన్, రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# సిరికొండలో విషాదం: ఎల్లమ్మ చెరువులో దూకి యువకుడి ఆత్మహత్య

**నిజామాబాద్ రూరల్ సిరికొండ, సెప్టెంబర్ 20, నేటి శుభోదయ :** సిరికొండ మండల కేంద్రంలో ఆదివారం సాయంత్రం చోటుచేసుకున్న ఘోర ప్రమాదం స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. సిరికొండ గ్రామానికి చెందిన పారిపల్లి సాయి కుమార్ (32) స్థానిక ఎల్లమ్మ చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.ఘటన వివరాలుఆదివారం సాయంత్రం సుమారు 06:00 గంటల సమయంలో సాయి కుమార్ ఎల్లమ్మ చెరువులోకి దూకడాన్ని గమనించిన స్థానికులు, గ్రామస్తులు వెంటనే చెరువు లోకి దిగి ఆయనను బయటకు తీశారు. అనంతరం హుటాహుటిన ఆసుపత్రికి తరలించేందుకు ప్రయత్నించినప్పటికీ, మార్గమధ్యలోనే సాయి కుమార్ ప్రాణాలు కోల్పోయాడు.మృతుడి తల్లి ఇచ్చిన ఫిర్యాదు/దరఖాస్తు మేరకు సిరికొండ పోలీసులు కేసు నమోదు చేసు కున్నారు. ఆత్మహత్యకు గల కారణాలు ఏంటి అనే కోణంలో పోలీసులు దర్యాప్తు వేగవంతం చేశారు. ఘటనకు సంబంధిం చిన పూర్తి వివరాలను సేకరిస్తున్నట్లు స్థానిక పోలీసులు తెలిపారు.యువకుడి అకాల మరణంతో సిరికొండ గ్రామంలో




శోకసంద్రం అలుముకుంది.

# స్వచ్ఛత హీ సేవ" పథకంలో భాగంగా రామభక్తుల శ్రమదానం.





**పినపాక, సెప్టెంబర్ 20, నేటి శుభోదయ :** గ్రామంలోని వివిధ ప్రదేశాలలో ఉన్న చెత్తను తొలగించి పరిశు భ్రమైన, స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం రూపొందించిన" స్వచ్ఛతా హీ సేవ" పథకంలో భాగంగా మండల కేంద్రంలోని రామాలయం నందు శ్రీరామ భక్తులతో కలిసి స్థానిక సర్పంచ్ అరిగెల అలివేలు పారిశుద్ధ సిబ్బంది సహకారంతో రామాలయ ప్రాంగణాన్ని , పరిసర ప్రాంతాల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించి ఆలయాన్ని శుభ్రం చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అరిగెల అలివేలు మాట్లాడుతూ గ్రామస్తులు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలని, పారిశుద్ధ్య కార్మికుల సేవలను గౌరవిస్తూ ప్రతి ఒక్కరూ స్వచ్ఛత కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.స్వచ్ఛత ఒక్కరోజు కార్యక్రమంగా కాకుండా నిత్య జీవితంలో ఒక అలవాటుగా మారినప్పుడే పరి శుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పాటవుతుందన్నారు గ్రామస్తుల సహకారంతో నీటి సమస్య పరిష్కారానికై తమ వంతు సహకారాన్ని అందించారు. భక్తితో పాటు సేవా భావాన్ని చాటిన రామ భక్తుల శ్రమదానం స్థానికులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో మహిళలు, గ్రామస్తులు, యువత, తదిత రులు పాల్గొన్నారు.

# స్వచ్ఛత హీ సేవ" పథకంలో భాగంగా రామభక్తుల శ్రమదానం.

- **నందిగామ శివారులో తీన్మార్ మల్లన్నను కలిసిన జర్పుల భాస్కర్ నాయక్**

**మిడ్జిల్, సెప్టెంబర్ 20, నేటి శుభోదయ :** ప్రజా రాజ్యాధికార పార్టీ అధ్యక్షుడు, బహుజనవాది తీన్మార్ మల్లన్న చేపడుతున్న ప్రజా ఉద్యమ పాదయాత్రలో భాగంగా నందిగామ శివారులో ప్రజా సేవకుడు జర్పుల భాస్కర్ నాయక్ ఆత్మీయంగా పలకరించారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్నతో కొద్దిసేపు మాట్లాడి పాదయాత్ర ఉద్దేశాలు, ప్రజా సమస్యలపై చర్చించారు.ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకు నేందుకు ప్రజల మధ్యకు వెళ్లడం ద్వారా క్షేత్రస్థాయి పరిస్థితులు మరింత స్పష్టంగా తెలుస్తాయని భాస్కర్ నాయక్ పేర్కొన్నారు. ప్రజల సమస్యలు, వారి అవసరాలను పాలకుల దృష్టికి తీసుకె ళ్లేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు.పాదయాత్రలో ప్రజల నుంచి సమస్యలను తెలుసు కుంటూ ముందుకు సాగుతున్న తీన్మార్ మల్లన్నను ఈ సందర్భంగా భాస్కర్ నాయక్ అభినందించారు. ప్రజల గొంతుకను బలంగా వినిపించే కార్యక్రమాలు ప్రజాస్వా మ్యంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.ఈ ఆత్మీయ కల యికలో పాదయాత్రకు సంబంధించిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఘనంగా కుంకుమార్చన వినాయక మండపాల్లో భక్తుల సందడి.







**బి హెచ్ ఇ ఎల్, సెప్టెంబర్ 20, నేటి శుభోదయ :** వినాయక చవితి సందర్భంగా బి హెచ్ ఇ ఎల్, టౌన్ షిప్ లోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలు భక్తులతో సందడిగా మారాయి. ప్రత్యేకంగా అలంకరించిన మండపాల్లో భక్తులు గణనా థుడిని దర్శించుకుని పూజలు నిర్వహిస్తున్నారు. నిర్వాహకులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నారు. పోలీస్ లైన్ లో ఏర్పాటు చేసిన మండపంలో మహిళలు కుంకుమార్చన పూజ నిర్వహించారు. మహిళలు, పెద్దలు పూజల్లో పాల్గొంటున్నారు. పిల్లలకు మ్యూజికల్ చైర్స్, డ్యాన్స్, సింగింగ్ వంటి పాటలు నిర్వహిస్తున్నారు. నిత్యం పంతుళ్లు వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించగా, మహిళలు ఆటపాటలతో అలరిస్తున్నారు. బిజెపి నేత కంజర్ల కృష్ణ మూర్తి చారి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# చౌడమ్మగుట్ట తండాలో ఘనంగా వినాయకుడి లడ్డూ వేలం, రూ.60,127కు లడ్డూను కైవసం చేసుకున్న మంగా శంకర్ (ఏ ఎస్ ఎస్ జి)

- **భక్తిశ్రద్ధలతో నిర్వహించిన వేలంపాటలో పోటాపోటీ**
- **లడ్డూ విజేతకు ఘన సన్మానం చేసిన తండావాసులు**



**ఫరూక్‌నగర్, సెప్టెంబర్ 20, నేటి శుభోదయ :** రంగారెడ్డి జిల్లా ఫరూక్‌నగర్ మండలం చౌడమ్మగుట్ట తండా గ్రామపంచాయతీ పరిధిలోని భవానీ యూత్ మండపం ఆధ్వర్యంలో వినాయకుడి లడ్డూ వేలంపా టను ఘనంగా నిర్వహించారు. భక్తిశ్రద్ధల నడుమ జరిగిన ఈ వేలంపాటలో పలువురు భక్తులు ఉత్సాహంగా పాల్గొని లడ్డూను దక్కించుకునేందుకు పోటీప డ్డారు.చివరకు మంగా శంకర్( ఏ ఎస్ ఎస్ జి ) రూ.60,127లకు వినాయకుడి లడ్డూను కైవసం చేసుకున్నారు. లడ్డూ వేలంలో విజయం సాధించిన మంగా శంకర్‌ను తండావాసులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. గణ నాథుడి ఆశీస్సులు మంగా శంకర్‌తో పాటు వారి కుటుంబ సభ్యులపై ఎల్లవే ళలా ఉండాలని భక్తులు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ సర్పంచ్ గోపాల నాయక్, శంకర్ నాయక్, కృష్ణా నాయక్, రాజ్జి నాయక్, మోహన్ నాయక్, హరి, శివ, రమేష్, కార్ మెకానిక్ మధు సూదన్ గౌడ్, మహమ్మద్ అబ్బు, తదితరులతో పాటు చౌడమ్మగుట్ట తండావాసులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. వేలంపాట కార్యక్రమం భక్తి, ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది.

## నేడు ములకలపల్లిలో మంత్రి తుమ్మల పర్యటన

- రూ.463 లక్షలతో నిర్మించిన హై లెవెల్ వంతెన ప్రారంభం
- సీతారామ ప్రాజెక్టు పనుల పరిశీలించిన మంత్రి



**ఖమ్మం, ములకలపల్లి, సెప్టెంబర్ 20, నేటి శుభోదయ :** మండలంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు సోమవారం పర్యటించను న్నారు. అశ్వారావుపేట ఎమ్మెల్యే ఆదినారాయణతో కలిసి పలు అభివృద్ధి కార్య క్రమాల్లో పాల్గొననున్నారు. తొలుత చాపరాలపల్లి వద్ద పాములేరుపై రూ.463 లక్షలతో నిర్మించిన హై లెవెల్ వంతెనను ప్రారంభించనున్నారు. వంతెన అందుబాటులోకి రావడంతో పరిసర గ్రామాల ప్రజలకు రాకపోకల సౌకర్యం మెరుగుపడనుంది. వర్షాకాలంలో పాములేరు వరద ప్రవాహం కారణంగా రాకపోకలకు ఎదురయ్యే ఇబ్బందులు తగ్గనున్నాయి.అనం తరం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ,ఎమ్మెల్యే ఆదినారాయణతో కలిసి సీతారామ ప్రాజెక్టు పనులను పరిశీలించనున్నారు. ప్రాజెక్టు పనుల పురోగతి, నిర్మాణ దశలు, ఇతర అంశాలపై అధికారులతో వివరాలు తెలుసుకోనున్నారు. మంత్రి పర్యటన నేపథ్యంలో అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు కార్యక్రమాల్లో పాల్గొననున్నారు.

## డా. జగదీష్ మృతి పట్ల మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సంతాపం



**ఖమ్మం, సెప్టెంబర్ 20, నేటి శుభోదయ :** ఆదివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో మమత ఆసుపత్రి వైద్యుడు, న్యూరో సర్జన్ గా సేవలందిస్తున్న డా. జగదీష్ మృతి చెందడం పట్ల మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సంతాపం వ్యక్తం చేశారు. డా. జగదీష్ మృతి వైద్య రంగానికి, ఆయన కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు తీరని లోటని పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆకాంక్షించారు.

## ఖమ్మం నగరం 50వ డివిజన్ లో మహా అన్నదాన కార్యక్రమం ను ప్రారంభించిన యువనేత డాక్టర్ తుమ్మల యుగంధర్



**ఖమ్మం, సెప్టెంబర్ 20, నేటి శుభోదయ :** ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 50వ డివిజన్ లో శ్రీ గణేష్ ఉత్సవకమిటీ,రాపర్తినగర్ వారు ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద ఆదివారం యువనేత డాక్టర్ తుమ్మల యుగంధర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కమిటీ వారు ఏర్పాటుచేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని నగర మాజీ మేయర్ పునకొల్లు నీరజ, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ ఖాదర్ బాబా తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు నార్నె వెంకటప్రసాద్ ,షైన్ ఇండియా స్కూల్ చైర్మన్ తాళ్లూరి సృజన్ కుమార్, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పిల్లల భవిష్యత్తుకు బాటలు చూపు గణేశా

- గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా క్రీడాకారుల భవిష్యత్తుకు మార్గం చూపాలని హోమం



**ఖమ్మం, సెప్టెంబర్ 20, నేటి శుభోదయ :** తమ చిన్నారుల క్రీడా భవిష్యత్తు, ఉజ్వల మైన విద్య ప్రకాశవంతంగా విరజిల్లాలని కోరుతూ క్రీడాకారుల తల్లిదండ్రుల ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కేంద్రంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో ఆదివారం గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలతో పాటు హోమం నిర్వహించారు. ఈసందర్భంగా క్రీడాకారుల తల్లిదండ్రులు మాట్లాడుతూ మనందరిపై బొజ్జ గణపయ్య ఆశీస్సులు ఉండాలని, నేటి విద్యార్థులు అటు చదువు, ఇటు క్రీడల పట్ల శ్రద్ధాసక్తిని కనబరుస్తూ, పిల్లల భవిష్యత్తుకు ఉన్నతమైన బాటలు వేసే విధంగా కరుణ చూపు గణేశా అంటూ ప్రత్యేక పూజల్లో వేడుకున్నామన్నారు. నేటి యువత చెడు మార్గాన్ని వీడి, మంచి మార్గంలో పయనిస్తూ, ఆరోగ్య కరమైన సమాజాన్ని నిర్మించడంలో విద్యార్థులు, క్రీడాకారులు, యువత, ముందు ఉండే విధంగా ఆ గణేశుడు దీవించాలని పూజల్లో వేడుకున్నట్లు వివరించారు. ఈ ప్రత్యేక పూజా కార్యక్రమంలో పలు క్రీడా విభాగాలకు క్రీడాకారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## డివైడర్‌ను ఢీకొట్టి మంటల్లో కారు, వైద్యుడు సజీవ దహనం

- సూర్యపేట సమీపంలో గల పిల్లలమర్రి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం
- మృతుడు ఖమ్మం మమత ఆసుపత్రి న్యూరో సర్జన్ డాక్టర్ కాసకుర్తి జగదీష్
- ప్రమాద కారణాలపై పోలీసుల దర్యాప్తు, వైద్య వర్గాల్లో తీవ్ర విషాదం



**ఖమ్మం, సెప్టెంబర్ 20, నేటి శుభోదయ :** సూర్యాపేట–ఖమ్మం 65 జాతీయ రహదారిపై ఆదివారం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. పిల్లలమర్రి సమీపంలో ప్రయాణిస్తున్న వోల్వో కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. క్షణాల్లోనే మంటలు కారును చుట్టుముట్టడంతో అందులో చిక్కుకున్న వ్యక్తి బయటకు రాలేక సజీవ దహనమయ్యాడు.ఈ ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తిని ఖమ్మంలోని మమత ఆసుపత్రిలో న్యూరో సర్జన్‌గా పనిచేస్తున్న డాక్టర్ కాసకుర్తి జగదీష్ గా పోలీసులు గుర్తించారు. ఆయన మృతి చెందిన విషయం తెలియడంతో ఖమ్మం వైద్య వర్గాల్లో తీవ్ర విషాదం నెలకొంది.పోలీసుల ప్రాథమిక సమాచారం మేరకు.. కారు పిల్లలమర్రి సమీపానికి చేరుకున్న సమయంలో అదుపుతప్పి రహదారి మధ్యలోని డివైడర్‌ను ఢీకొట్టింది. ఢీకొన్న వెంటనే కారులో మంటలు చెలరేగి వేగంగా వ్యాపించాయి. ప్రమాద తీవ్రతకు కారు పూర్తిగా దగ్ధమైంది. కారులో చిక్కుకున్న డాక్టర్ జగదీష్ బయటకు వచ్చే అవకాశం లేకపోవడంతో మంటల్లోనే మృతి చెందినట్లు తెలుస్తోంది. ప్రమాదం జరిగిన వెంటనే సమాచారం అందుకున్న సూర్యాపేట రూరల్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. రూరల్ ఎస్సై అనిల్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రమాదానికి దారితీసిన పరిస్థితులపై వివరాలు సేకరించారు. ప్రమాద సమయంలో కారులో డాక్టర్ జగదీష్ ఒక్కరే ఉన్నారా, మరెవరైనా ప్రయాణించారా అనే అంశంతో పాటు కారు అదుపుతప్పడానికి గల కారణాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

**గుర్తుపట్టలేనంతగా దగ్ధమైన కారు**

ప్రమాదం అనంతరం మంటల తీవ్రతకు కారు పూర్తిగా కాలిపోవడంతో తొలుత మృతుడి గుర్తింపులో ఇబ్బందులు ఎదురైనట్లు సమాచారం. అనంతరం పోలీసులు వివిధ ఆధారాల ద్వారా మృతుడిని డాక్టర్ కాసకుర్తి జగదీష్‌గా గుర్తించారు. ప్రమాదానికి అతివేగం కారణమా, వాహనంలో సాంకేతిక సమస్య తలెత్తిందా, డివైడర్‌ను ఢీకొన్న తర్వాతే మంటలు చెలరేగాయా అనే కోణాల్లో విచారణ కొనసాగుతోంది. పోలీసుల దర్యాప్తులో పూర్తి వివరాలు వెల్లడి కావాల్సి ఉంది.

**వైద్య వర్గాల్లో విషాదఛాయలు**

ఖమ్మం మమత ఆసుపత్రిలో న్యూరో సర్జన్‌గా సేవలందిస్తున్న డాక్టర్ కాసకుర్తి జగదీష్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారన్న సమాచారం వైద్య వర్గాలను దిగ్భ్రాంతికి గురి చేసింది. ఊహించని ప్రమాదంలో ఆయన ప్రాణాలు కోల్పోవడంతో సహచర వైద్యులు, ఆసుపత్రి సిబ్బందిలో విషాదం నెలకొంది.

## అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్న పాలెపు విజయ వెంకటరమణ





**ఖమ్మం, సెప్టెంబర్ 20, నేటి శుభోదయ :** ఖమ్మం నగరంలో గల 44 వ డివిజన్ లో శ్రీ సాయి గణేష్ ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో ఆదివారం అన్నప్రసాద కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన 44 వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ పాలెపు విజయ వెంకటరమణ అన్నప్రసాద వితరణ లో పాల్గొని విచ్చేసిన భక్తులకు అన్న వితరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 20 సంవత్సరంలుగా పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న శ్రీ సాయి గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో కూడా ఇదే విధంగా మంచి కార్యక్రమాలను నిర్వహించాలని మీ అందరికీ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ మీ కావాల్సిన సహాయ సహకారాలు అందించడానికి సిద్దంగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, డివిజన్ కాంగ్రెస్ నాయకులు, మైనార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## లంబోదరునికి ప్రత్యేక పూజలు



**ఖమ్మం, సెప్టెంబర్ 20, నేటి శుభోదయ :** స్థానిక జహీర్ పుర ఎస్సీ కాలనీలోని రేషన్ షాపు వద్ద లంబోదర యూత్ అసోసియేషన్ గణేష్ ఉత్సవ సమితి ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో ఎస్బిఐటి, ఆర్ జె సి విద్యాసంస్థల చైర్మన్ ఆర్ జె సి కృష్ణ లంబోదరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. యువ నాయకులు నామవరపు ఈశ్వర్, నామవరపు సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక కుంకుమ పూజ కార్యక్రమానికి ఆర్ జె సి కృష్ణ ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. గణనాథుడికి ధూప దీప నైవేద్యాలతో, హారతులతో పూజలు చేశారు. అనంతరం సామూహిక కుంకుమ పూజ కార్యక్రమాన్ని నిర్వహించి మహిళా భక్తులకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ఆర్ జె సి కృష్ణ మాట్లాడుతూ గణేష్ వేడుకలు ప్రజల్లో ఐకమత్యాన్ని , సహకార గుణాన్ని పెంపొందిస్తున్నాయ ని తెలిపారు. నామవరపు ఈశ్వర్ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాల స్ఫూర్తితో యువత సమైక్యతతో ఉండి తమ ప్రాంతాల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు నామవరపు సతీష్, పి నాగరాజు, పోటు శరత్, బత్తుల మురళి, కనకం వీరభద్రం, మాటేటి కిరణ్, రాఘవరపు ప్రసాద్, సత్యనారాయణ, వడ్లమూడి రవి, మానుకొండ చంద్రకాంత్, భరత్, సంపత్, గాదె రవి, ముతేష్, అనిల్ , ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నేటి శుభోదయ
ప్రజా క్షేమం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక
సోమవారం | హైదరాబాద్
21 - 09 - 2026
www.netisubhodaya.com


# ప్రజల విజ్ఞానాన్ని పెంపొందించే సాధనాలు వార్తాపత్రికలు

- **విజ్ఞాన్ లో వార్తాపత్రికల ప్రాధాన్యత పై చర్చాగోష్ఠి**

**ఖమ్మం, సెప్టెంబర్ 20, నేటి శుభోదయ :** ప్రజల విజ్ఞానాన్ని పెంపొందించే సాధనాలు వార్తాపత్రికలని సీనియర్ జర్నలిస్ట్ ఎస్. వి. సూర్యనారాయణ అన్నారు. ఇల్లందు లోని విజ్ఞాన్ విద్యాలయంలో ఆదివారం నిర్వహించిన 'ప్రజలు – వార్తాపత్రికలు' చర్యాగోష్ఠిలో ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో వార్తాపత్రికల పాత్ర అమూల్యమని, సమాజసేవ లో పత్రికల పాత్ర ప్రశంసనీయమని అన్నారు. సమాజంలోని వివిధ రంగాలకు చెందిన ప్రజలు దేశంలోను, రాష్ట్రం లోనూ జరుగుతున్న సంఘటనలు, విశేషాలను పత్రికల ద్వారా తెలుసుకుంటున్నారని, వార్తాపత్రికలు సమకాలీన సామాజిక అంశాలపై విశ్లేషణాత్మక వ్యాసాలను, మేధావుల అభిప్రాయాలను ప్రచురిస్తూ ప్రజల్లో అవగాహన కలిగిస్తున్నాయని ప్రశంసించారు. వార్తాపత్రికల ద్వారా జరుగుతున్న సంఘటనలు తెలుసుకోవడమే కాకుండా సామాజిక, రాజకీయ, ఆర్థిక, విద్య, వైజ్ఞానిక, సాంస్కృతిక రంగాలకు చెందిన అనేక విషయాలపై ప్రజలకు అవగాహన ఏర్పడుతుందని ఆయన అన్నారు. సాంకేతిక పరిజ్ఞానం ఎంత అభివృద్ధి చెందినప్పటికీ ప్రింట్ మీడియాలో గల పత్రికలకు ప్రజల్లో ఎల్లప్పుడూ ఆదరణ ఉంటుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్న విజ్ఞానాన్ని పత్రికలు ప్రజలకు అందుబాటులోకి తెస్తున్నాయని ఆయన అన్నారు. ఒక విషయాన్ని ఎలా వ్రాయాలో పత్రికలు చదివేవారికి తెలుస్తుందని అన్నారు. ప్రజాస్వామ్యంలో నిరంతరం ప్రజలను జాగృతపరిచే పత్రికల పాత్ర విలువ కట్టలేనిదని ఆయన స్పష్టం చేశారు. విద్యార్థులు తమ భాషాపరిజ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి వార్తాపత్రికలు ఎంతగానో ఉపకరిస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ చర్చాగోష్ఠికి అధ్యక్షత వహించిన విజ్ఞాన్ ప్రిన్సిపాల్ టి. సంతోష్ కుమార్ మాట్లాడుతూ పిల్లలకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థి దశనుండే పత్రికల పట్ల శ్రద్ధ కలిగించాలని కోరారు. సమాజంలోని వివిధ సమస్యలపై పత్రికలలో వచ్చే లోతైన విశ్లేషణలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. గ్రూప్స్, సివిల్ సర్వీసెస్ వ్రాసేవారు పత్రికలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఎంతో ప్రాధాన్యత ఉన్నందున వార్తాపత్రికలకు రానున్న కాలంలో ప్రజలు విశేషంగా ఆదరించాలని, పాఠకుల సంఖ్య కూడా గణనీయంగా పెరగాలని ఆయన ఆకాంక్షించారు.

# మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎసిపి రమణమూర్తి




**ఖమ్మం, సెప్టెంబర్ 20, నేటి శుభోదయ :** ఖమ్మం శ్రీనివాస్ నగర్ 17వ డివిజన్ శ్రీ బాల గణేష్ ఉత్సవ కమిటీ రెండవ వార్షికోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ఎసిపి రమణమూర్తి , త్రీ టౌన్ సీఐ మోహన్ బాబు, 27వ డివిజన్ కార్పొరేటర్ దొడ్డ నగేష్ ల చేతుల మీదుగా లాంఛనంగా ప్రారంభించడం జరిగింది . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని , అన్ని దానాల కంటే అన్నదానం చాలా గొప్పదని అది మహా పుణ్యం అని అన్నారు . వినాయకుని కృప కటాక్షం అందరిపై ఉండాలని ఆకాంక్షించారు . ఈ కార్యక్రమంలో నాయకులు చెవుల శ్రీనివాసరావు , రాజశేఖర్ , ఖయ్యూం , వల్లూరి తిరుపతిరావు , దొడ్డ నాగరాజు , గును గుండ్ల నాగార్జున , చిదగాని సుధాకర్ , జక్కుల లక్ష్మణరావు , కొమ్ము మల్లయ్య , మాలే విజయ్ , సతీష్ , సంతోష్ , జాల నాగేశ్వరరావు , షేక్ పాషా , ప్రసాద్ , కొమ్ము మల్లయ్య తదితరులు పాల్గొన్నారు .

# ఖమ్మంలో పేదల ఇళ్ల కూల్చివేతను తీవ్రంగా నిరసిస్తున్నాం : మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

- **పేదల పక్షాన బీఆర్ఎస్ ఎప్పుడు పోరాడుతుంది : పువ్వాడ**





**ఖమ్మం, సెప్టెంబర్ 20, నేటి శుభోదయ :** ప్రభుత్వంలో అధికారుల సమన్వయ లోపం, పాలకుల నిర్లక్ష్యం వల్ల పేద ప్రజల ఇళ్లను ఇష్టమొచ్చినట్లు కూల్చివేస్తున్నారని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారంలో కేసీఆర్ లేరని, పువ్వాడ అజయ్ కుమార్ లేరని భావించి, పేదల ఇళ్లకు రక్షణ లేకుండా చేసి కూల్చివేస్తున్నారని విమర్శించారు. --- పేదల ఇళ్ల కూల్చివేత దారుణం వెలుగుమట్లలో పేదలు ఎంతో కష్టపడి నిర్మించుకున్న ఇళ్లను అర్ధరాత్రి వేళ నేలమట్టం చేసి, గుట్టలుగా మార్చడం చాలా బాధాకరమైన విషయం.ఖమ్మంలో రెక్కాడితే గానీ డొకాడని పేద ప్రజలు ఖాళీ స్థలాల్లో గూడు ఏర్పాటు చేసుకుంటే, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి దాదాపు 3000 మంది పేదలకు జిఓ 58 ద్వారా స్థల క్రమబద్ధీకరణ (పట్టాలు) అందించడం జరిగింది. వెలుగుమట్ల, శ్రీనివాసనగర్ తదితర ప్రాంతాల్లో పేదలు నివసిస్తున్న స్థలాలను కేసీఆర్ స్వయంగా పరిశీలించారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కట్టిస్తామని ప్రతిపాదించినా, పేదలు తమ స్థలాలే తమకు కావాలని కోరడంతో, వారున్న స్థలాలకే క్రమబద్ధీకరణ పట్టాలు ఇవ్వడం జరిగింది. 2014 నాటి జిఓ 58 ని మళ్లీ 2023 ఫిబ్రవరిలో పొడిగించి, ఖమ్మంలో అర్హులైన పేదలందరికీ కలెక్టర్ సంతకంతో కూడిన పట్టాలను అందించాం. హైకోర్టు పాత ఆర్డర్ ఆధారంగా అధికారులు చర్యలు తీసుకుంటున్న వేళ, బిఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ తరపున న్యాయవాదులు రవీందర్, ఖమ్మం బిడ్డ నిరోష కోర్టులో నిలబడి పేదల తరుపున గళం విప్పారు. అధికారుల దృష్టికి వెళ్లని ఈ జిఓ 58 పట్టాల వాస్తవాన్ని కోర్టు ముందుంచారు.శ్రీనివాసనగర్‌తో పాటు పరిసర ప్రాంతాల్లో 696 మంది పేద కుటుంబాలు లబ్ది పొందిన విషయాన్ని కమిషనర్, ఉన్నతాధికారులు గుర్తించారని తెలిపారు. పేద ప్రజలను కాపాడాలని న్యాయస్థానాన్ని, అధికారులను చేతులు జోడించి వేడుకుంటున్నాను. కోర్టు ఆదేశించినట్లుగా వారం రోజుల్లో సరైన నివేదికను తయారుచేసి, నిరుపేదలకు న్యాయం చేయాలని, వారు కట్టుకున్న ఇళ్లకు రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ కార్యక్రమంలో ఆర్జేసి కృష్ణ, పగడాల నాగరాజు, బచ్చు విజయ్ కుమార్, పాలడుగు పాపారావు, మాటేటి నాగేశ్వరరావు, మండడుపు రామకృష్ణ, ఖయుమ్, మెంతుల శ్రీశైలం, దడాల రఘు,మస్తాన్, వెంకటేశ్వర్లు,మాటూరి లక్షి నారాయణ,లెలిన్ లీగల్ సెల్ నిరోషా,తిరుమల్ రావు,సుగుణ రావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదానం



**ఖమ్మం, సెప్టెంబర్ 20, నేటి శుభోదయ :** ఖమ్మం రాపర్తి నగర్ 58 వ డివిజన్ నందు శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గత 22 సంవత్సరాల నుండి జరుగుతున్న శ్రీ గణేష్ ఉత్సవ సంబరాలు ఈ ఏడాది అంబరాన్ని అంటుతున్నాయి.ఆదివారం జరిగిన అన్నదాన కార్యక్రమంలో 1500 కు పైగా భక్తులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బండారుపల్లి గంగాధర్ దంపతులు,తిరుక్కోవాలురి నరసింహస్వామి దంపతులు, మద్ది వెంకటరెడ్డి దంపతులు, బోయపోతుల జనార్ధన్ దంపతులు, బానోతు బావ్ సింగు దంపతులు ఈ అన్నదాన కార్యక్రమంకు సహకరించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు జిల్లా కాంగ్రెస్ నాయకులు శెట్టి రంగారావు, ఆకుతోట ఉపేందర్, చిలకా కోటయ్య, కొప్పుల మాధవరావు, తాళ్లూరి సోమయ్య, నాంపల్లి శంకరయ్య, ఏటుకూరి కోటేశ్వరరావు, ధర్మపురి లక్ష్మీనారాయణ, సుంకర నాగరాజు, అప్పనబోయిన వెంకటనారాయణ , జవ్వాజి శ్రీనివాసరావు, పిల్లమర్రి లక్షి నారాయణ, తాటికొండ నారాయణ,బచ్చు మధు, సముద్రాల శ్రీనివాసరావు, ఉమా, సులోచన, సత్యవతి, సవిత, ఉష మరియు శేష మణి తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజు, విజయలక్ష్మీ పుణ్య దంపతులు తమ కుటుంబంతో కలిసి గణనాథుడికి ప్రత్యేక పూజలు




**ఖమ్మం, సెప్టెంబర్ 20, నేటి శుభోదయ :** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర, విజయలక్ష్మీ పుణ్య దంపతులు తమ కుటుంబంతో కలిసి గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు.బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీ లోని ఎంపీ రవిచంద్ర నివాసం వద్ద కొన్నేళ్లుగా వద్దిరాజు రవిచంద్ర (వీఆర్సీ)యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి.ఈ ఉత్సవాలలో భాగంగా శనివారం రాత్రి ఎంపీ రవిచంద్ర తన ధర్మపత్ని విజయలక్ష్మీ, కూతురు డాక్టర్ గంగుల గంగాభవాని, కుమారుడు-కోడలు నిఖిల్ చంద్ర-అనీల,వద్దిరాజు ప్రీతమ్,మనమళ్లు గంగుల సనవ్,గంగుల సౌరవ్ తదితరులతో కలిసి విఘ్నేశ్వరుడికి కొబ్బరికాయలు కొట్టి తమ గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా బొజ్జ గణపయ్యను దర్శించుకున్న ఢిల్లీకి చెందిన తన మిత్రుడు అభయ్ ప్రతాప్ సింగ్ ను ఎంపీ రవిచంద్ర శాలువాతో సత్కరించారు.ఎంపీ రవిచంద్ర సన్నిహితులు మరికల్ పోత సుధీర్ కుమార్,ఆకుల రజిత్, రమేష్ హజారీ, శ్రీనివాస్ రెడ్డి,ఊసా రఘు,జెన్నాయికోడే జగన్మోహన్,బొమ్మ రాతి వేణు,జెన్నాయికోడే శేఖర్ తదితరులు వినాయకుడిని దర్శించుకున్నారు.ఆ తర్వాత ఎంపీ వద్దిరాజు,ఆయన కుమారుడు నిఖిల్ చంద్రలు తమ బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, అభిమానులకు అన్నప్రసాద వితరణ గావించారు.ఎంపీ వద్దిరాజు,ఆయన కుటుంబ సభ్యుల సంపూర్ణ సహకారంతో వీఆర్సీ సభ్యులు గుగులోతు నవీన్, ఎం.కృష్ణ,చీకటి అశోక్,శాగంటి సురేష్,ముకుంద అనిల్, మహేందర్,మల్యాల శేఖర్,అనంతుల శ్రీను-జ్యోతి,దండు రాజు,ప్రశాంత్, సాత్విక్ తదితరులు గణేష్ నవరాత్రోత్సవాలను నిర్వహిస్తున్నారు.

# నగేష్ కు ఘన నివాళి




**ఖమ్మం, సెప్టెంబర్ 20, నేటి శుభోదయ :** ఇటీవలి మరణించిన స్వరమధురిమ కల్చరల్స్ దివంగత అధ్యక్షుడు ఇసనపల్లి నగేష్ కు కళాకారులు ఘనంగా నివాళులు సమర్పించారు.వియంయన్ కల్చరల్ ఆర్గనైజేషన్ అధ్యక్షురాలు వంజా మాలతినాయుడు ఆధ్వర్యంలో ఆదివారం ఖమ్మం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నగేష్ సంస్మరణ సభ జరిగింది. స్వరమాధురి అధ్యక్ష ఉపాధ్యక్షులు,ప్రధాన కార్యదర్శి ఆదిరాజు పురుషోత్తమరావు, పున్నయ్య,ఎస్ ప్రకాష్,స్వరాజ్ ఆర్ట్స్ కుటుంబరావు,స్వరసుధ ఉపాధ్యక్షులు వీవీ రెడ్డి చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళులర్పించారు. గాయకులు పద్దు వెంకట్,బాజీ,బౌమిక్ సాయి,వసంత్, రాంబాబు,సంగయ్య, ఇశ్రాయేల్,సుధాకర్,ఎల్లయ్య,పాషా, జనార్ధన్,మంగీలాల్, మోజీ, నాగసాయి, ప్రసన్న, లక్కీ, కళ్యాణి, శకుంతల, పావని తమ గీతాలతో నివాళులర్పించారు.

# రైల్వే ప్రాజెక్టులకు కేంద్రం కదలిక

- తుమ్మల లేఖకు స్పందించిన కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్
- మంత్రి తుమ్మలకు ఫోన్ చేసి హామీ
- పాండు రంగాపురం–సాకేతపురి (సారపాక) రైల్వే లైన్ పనులు తక్షణమే ప్రారంభించేందుకు చర్యలు
- సత్తుపల్లి–కొవ్వూరు రైల్వే లైన్‌కు నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి
- పెనుబల్లి–కొండపల్లి (అమరావతి) కొత్త రైల్వే మార్గాన్ని మంజూరు చేయాలని కోరిన మంత్రి తుమ్మల



**ఖమ్మం, సారపాక, సెప్టెంబర్ 20, నేటి శుభోదయ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాతో పాటు ఉమ్మడి ఖమ్మం ప్రాంత ప్రజల చిరకాల రైల్వే కల సాకారం దిశగా కేంద్ర ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన లభించింది. పాండురంగాపురం–సాకేతపురి (సారపాక) రైల్వే లైన్ పనులను తక్షణమే ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు హామీ ఇచ్చారు. ఇటీవల మంత్రి తుమ్మల రాసిన లేఖకు స్పందించిన కేంద్ర మంత్రి ఫోన్‌లో మాట్లాడి, పెండింగ్‌లో ఉన్న రైల్వే అంశాలపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**భద్రాద్రి యాత్రికులకు మరింత సౌకర్యం**

భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయానికి దేశవ్యాప్తంగా భక్తులు, యాత్రికులు వస్తుంటారని మంత్రి తుమ్మల కేంద్ర మంత్రికి వివరించారు. పాండురంగాపురం–సాకేతపురి (సారపాక) రైల్వే లైన్ పూర్తయితే భద్రాచలం వచ్చే భక్తులకు రవాణా సౌకర్యం మరింత మెరుగుపడుతుందని తెలిపారు. భద్రాద్రి ప్రాంత అభివృద్ధికి, యాత్రికుల సౌకర్యానికి ఈ రైల్వే మార్గం ఎంతో కీలకమని పేర్కొంటూ పనులను వేగవంతం చేయాలని కోరారు. దీనిపై స్పందించిన అశ్విని వైష్ణవ్ పనులను తక్షణమే ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

**సత్తుపల్లి–కొవ్వూరు రైల్వే లైన్‌కు నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి**

సత్తుపల్లి–కొవ్వూరు రైల్వే లైన్ ఇప్పటికే రైల్వే బడ్జెట్‌లో ప్రకటించబడినప్పటికీ, నిధులు మంజూరు కాకపోవడంతో పనులు ముందుకు సాగడం లేదని మంత్రి తుమ్మల కేంద్ర రైల్వే మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ ప్రాజెక్టుకు అవసరమైన నిధులను మంజూరు చేసి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఇదే సమయంలో కొత్తగూడెం నుంచి సత్తుపల్లి వరకు సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో రైల్వే లైన్ నిర్మాణం ఇప్పటికే చేపట్టిన విషయాన్ని మంత్రి తుమ్మల వివరించారు. కొత్తగూడెం–సత్తుపల్లి రైల్వే అనుసంధానం ఉన్న నేపథ్యంలో సత్తుపల్లి–కొవ్వూరు మార్గం పూర్తయితే ఈ ప్రాంతం మరింత విస్తృత రైల్వే నెట్‌వర్క్‌తో అనుసంధానమవుతుందని తెలిపారు.

**పెనుబల్లి–కొండపల్లి (అమరావతి) కొత్త రైల్వే మార్గానికి మంజూరు కోరిన మంత్రి తుమ్మల**

పెనుబల్లి నుంచి కొండపల్లి (అమరావతి) వరకు కొత్త రైల్వే మార్గాన్ని మంజూరు చేయాలని మంత్రి తుమ్మల కేంద్ర రైల్వే మంత్రిని కోరారు. ఈ మార్గం ఏర్పాటుతో ఉమ్మడి ఖమ్మం ప్రాంతం నుంచి అమరావతి వైపు ప్రయాణించే ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడటంతో పాటు, వాణిజ్య, పారిశ్రామిక రంగాల అభివృద్ధికి కూడా దోహదపడుతుందని వివరించారు.సత్తుపల్లి–కొవ్వూరు మార్గానికి నిధుల మంజూరు, పెనుబల్లి–కొండపల్లి (అమరావతి) కొత్త రైల్వే మార్గం మంజూరుకు సంబంధించిన అంశాలను పరిశీలించేందుకు ప్రత్యేక బృందాలను పంపిస్తామని కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ హామీ ఇచ్చారు.

**భద్రాద్రి–ఉమ్మడి ఖమ్మం ప్రాంత అభివృద్ధికి రైల్వే అనుసంధానం కీలకం**

పాండురంగాపురం–సాకేతపురి (సారపాక) రైల్వే లైన్ పనులు ప్రారంభం, సత్తుపల్లి–కొవ్వూరు రైల్వే లైన్‌కు నిధుల మంజూరు, పెనుబల్లి–కొండపల్లి (అమరావతి) కొత్త రైల్వే మార్గానికి మంజూరు లభిస్తే భద్రాద్రి కొత్తగూడెం, ఉమ్మడి ఖమ్మం ప్రాంతాల రవాణా సౌకర్యాలు మరింత మెరుగుపడనున్నాయి. యాత్రికులు, ప్రయాణికులతో పాటు వాణిజ్య, పారిశ్రామిక రంగాలకు కూడా ఈ రైల్వే అనుసంధానాలు ప్రయోజనం చేకూర్చనున్నాయి.మంత్రి తుమ్మల చేసిన విజ్ఞప్తులకు కేంద్ర రైల్వే మంత్రి సానుకూలంగా స్పందించి ప్రత్యేక బృందాలను పంపిస్తామని, సంబంధిత అంశాలను పరిశీలించి చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం పట్ల ఈ ప్రాంత ప్రజల్లో ఆశలు చిగురిస్తున్నాయి.

## వినాయకునికి నైవేద్యం సమర్పించిన భక్తులు





**ఖమ్మం, సెప్టెంబర్ 20, నేటి శుభోదయ :** ఖమ్మం నగరంలో గల 58 డివిజన్ వినాయకుని సన్నిధిలో వైభవంగా మహా నైవేద్యాన్ని ఆదివారం భక్తులు విద్యానగర్, రోడ్ నంబర్ 5 అండ్ 6 లో గల శ్రీ వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక ఉత్సవాల్లో భాగంగా శ్రీ వినాయకునికి మహా నైవేద్యం సమర్పించారు.వివిధ రకాల సంప్రదాయ వంటకాలతో సిద్ధం చేసిన మహా నైవేద్యాన్ని భక్తిశ్రద్ధలతో స్వామివారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, చిన్నారులు, యువతతో పాటు భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు.భక్తి, సంప్రదాయం, ఐక్యతతో సాగుతున్న శ్రీ వినాయక ఉత్సవాల్లో ఈ మహా నైవేద్య కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## ఖమ్మం లో విన్ విషన్ కంటి హాస్పిటల్ ని ప్రారంభించిన మంత్రి తుమ్మల

- కార్యక్రమం లో పాల్గొన్న రామ సహాయం రఘురామరెడ్డి





**ఖమ్మం, సెప్టెంబర్ 20, నేటి శుభోదయ :** ఖమ్మం నగరంలో అత్యాధునిక సౌకర్యాలతో నిర్మించిన విన్ విజన్ కంటి ఐ హాస్పిటల్ ను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి తుమ్మల తో పాటు ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల హాస్పిటల్ మేనేజ్మెంట్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఖమ్మం జిల్లా ప్రజలకు మెరుగైన సేవలు అందించి మన్ననలు పొందాలని మంత్రి తుమ్మల కోరారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి తుమ్మల తో పాటు ఖమ్మం పార్లమెంట్ సభ్యుడు, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు సాదు రమేష్ రెడ్డి, నాగళ్ళ దీపక్ చౌదరి తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

## యువత పెడ మార్గం పట్టకుండా భక్తి శ్రద్ధలతో ఉండటం చాలా మంచిది : దండి సురేష్



**ఖమ్మం, సెప్టెంబర్ 20, నేటి శుభోదయ :** యువత పెడ మార్గం పట్టకుండా భక్తి శ్రద్ధలతో పదిమందిని ఉపయోగపడే విధంగా అన్నదానాలు చేస్తూ ప్రజలను ఆగట్టు కోవటం ఆ ప్రాంతంలో ఐక్యతకు ఉపయోగ పడుతుందని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ అన్నారు. ఆదివారం స్థానిక నరసింహస్వామి గుడి వద్ద ఏర్పాటు చేసిన వినాయక మండపంలో అన్నదానినికి ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు భక్తి శ్రద్ధలు ఎవరిని హాని చేయకుండా అన్ని కులాల మతాలకు గౌరవం ఇస్తూ అన్ని మతాలను సమానంగా చూడటమే నిజమైన భక్తి అని భక్తిని ఈరోజు మతం మత్తులో నుంచి యువతను పెడ మార్గామ్ పాటిస్తున్నారు అని యువత మేల్కోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ అన్నదాన కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ శివకృష్ణ, డాక్టర్ కూరపాటి ప్రదీప్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు మహమ్మద్ సలాం, జిల్లా కార్యవర్గ సభ్యులు యానాల సాంబశివ రెడ్డి, సతీష్ రెడ్డి, యాకయ్య, ఏఐవైఎఫ్ నగర అధ్యక్షుడు దుర్గానాథ్, రవివర్మ, తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాల వద్ద పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్



**ఖమ్మం, సెప్టెంబర్ 20, నేటి శుభోదయ :** ఖమ్మం నగరంలోని పలు డివిజన్లలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా మండపాల్లో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని, విఘ్నేశ్వరునికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.అనంతరం గణేష్ ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొని భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానికులు పువ్వాడ అజయ్ కుమార్‌కు ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితి పర్వదినం ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి సమృద్ధులు అందించాలని విఘ్నేశ్వర స్వామిని ప్రార్థించినట్లు తెలిపారు. గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, సోదరభావంతో నిర్వహించడంతో పాటు శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా అందరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఆర్ జే సి కృష్ణ,పగడాల నాగరాజు, కర్నాటి కృష్ణ,బచ్చు విజయ్ కుమార్, బత్తుల మురళి,తోట రామారావు గోవిందమ్మ, ముక్కాల రాజేష్, కూరాకుల వలరాజు,వంగాల వెంకట్, బండి నవీన్, మోరంపూడి సాయి,పోట్ల శ్రీకాంత్, సిరిపురపు సుదర్శన్, పిల్లి శేఖర్,లక్ష్మి ప్రసన్న సాయి కిరణ్,దేవభక్తిని కిషోర్,గొల్లపుడి రాంప్రసాద్, మాటేటి కిరణ్,కొమ్ము విజేత, వల్లభనేని రామారావు, షకీనా, కృష్ణ ప్రసాద్,గార్లపాటి సంతోష్, చిక్కుల నాని,పవన్,గాదె అనిల్, సురేష్,వీరేందర్,అశోక్,మోహన్, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ లో నేడు నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు : జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

**ఖమ్మం, సెప్టెంబర్ 20, నేటి శుభోదయ :** నేడు (సోమవారం) ఖమ్మం కలెక్టరేట్ లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమాన్ని అనివార్య పరిపాలనా కారణాల రీత్యా రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు.మండల, డివిజన్ల స్థాయిలో నిర్వహించబడే ప్రజావాణి కార్యక్రమం యధావిధిగా సోమవారం మధ్యాహ్నం 1.00 గంట వరకు నిర్వహించ బడుతుందని కలెక్టర్ అన్నారు. ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

Printed Published and Owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao, RNI Title Code :- RNI TELTEL/2024/89620